# రెండవ ఏఎన్ఎం లను రెగ్యూలర్ చేయాలి

**- మేడి ప్రియదర్శిని డిమాండ్**






నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఆగష్టు 23(తీన్మార్ న్యూస్): ప్రభుత్వం విడుదల చేసిన ఏఎన్ఎం ల నియామకాల నోటిఫికేషన్ రద్దు చేసి ఎటువంటి పరీక్షలు లేకుండా రెండవ ఏఎన్ఎం లను వెంటనే రెగ్యులర్ చేయాలని బిఎస్పి నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి మేడి ప్రియదర్శిని డిమాండ్ చేశారు. నల్లగొండ కలెక్టర్ ఆఫీస్ దగ్గర ఏఎన్ఎం లు నిర్వహిస్తున్న ధర్నా కు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా బిఎస్పి నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి మేడి ప్రియదర్శిని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు ఔట్సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ ఇచ్చారు, కానీ వారి ఆశలు నెరవేరలేదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు నుండి దాదాపు 20 సంవత్సరముల సుదీర్ఘకాలము నుండి ఎంపిహెచ్ ఎ (ఈ)లకు సమానంగా విధులు నిర్వహిస్తూ సేవలు అందిస్తున్నరు అని అన్నారు. ఎలాంటి ఉద్యోగ భద్రత, ఆరోగ్య భద్రత లేకున్నా ఏదో ఒక రోజు రెగ్యులర్ చేస్తారని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 10 సంవత్సరాలుగా ఎదురుచూస్తున్నారు అని అన్నారు. కోవిడ్-19 మహమ్మారి సమయంలో కుటుంబాలకు దూరంగా ఉంటూ, వ్యాధిగ్రస్తులకు దగ్గర ఉన్న సమయంలో కొంతమంది ప్రాణాలు కోల్పోయిన ప్రాణాలు లెక్క చేయకుండా ప్రతి నిత్యం అందుబాటులో ఉండి సేవలందిస్తున్నారు అని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం రెండవ ఏఎన్ఎం లను ఎటువంటి పరీక్షలు లేకుండా వెంటనే రెగ్యులర్చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి కేతేపల్లి మండల అధ్యక్షులు ఎడ్ల విజయ్, రెండవ ఏఎన్ఎం లు సామ సునీత, యాతకుల మాధవి, రూప, శ్రీలత, అరుణ, విజయ్ జయలక్ష్మి, వసంత, మాదవి, మల్లిక, తదితరులు పాల్గొన్నారు.

# ఏరియర్స్ బకాయిలు వెంటనే చెల్లించాలి

**- మెరుపు సమ్మె లో మున్సిపల్ కార్మికులు**





నల్లగొండ టౌన్, ఆగష్టు 23(తీన్మార్ న్యూస్): నల్లగొండ మున్సిపాలిటీలో కార్మికులకు ఇవ్వాల్సిన 11వ పిఆర్సి ఏరియర్స్ బకాయిలు వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం, జిల్లా సహాయ దండెంపల్లి సత్తయ్య డిమాండ్ చేశారు. బుధవారం తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు మెరుపు సమ్మె చేసి మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2021 జూన్ నుండి 11వ పిఆర్సి అమలు చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించిన 2022 జూన్ నుండి వేతనాలు అమలు చేశారని గడిచిన సంవత్సర కాలం పెరిగిన బకాయి ఏరియాస్ వేతనాలు ఇస్తామని మాటలు చెబుతూ కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు.

గతంలో ఆందోళన చేసిన సందర్భంలో సుమారు ప్రతి కార్మికుడి సుమారు రూ.50,000/- వేల రూపాయలు రావలసి ఉండగా విడతలవారీగా ఇస్తామని హామీ ఇచ్చి మొదటి విడత ఇచ్చి మిగతా ఇవ్వకుండా విస్మరించారని ఆరోపించారు. ఏరియర్స్ బకాయిలు ఇచ్చేవరకు సమ్మె విరమించేది లేదని హెచ్చరించారు. బట్టలు, ఆప్రాన్లు కొంతమందికి పిఎఫ్, ఈఎస్ఐ సరైన వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్నారని, కార్మికుల సమస్యలపై అధికారులు నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తున్నారని ఆరోపించారు.

కమిషనర్ హామీ.మెరుపు సమ్మె తాత్కాలిక వాయిదా

ఏరియర్స్ బకాయిల కోసం మున్సిపల్ కార్మికులు కార్యాలయం ముందు చేస్తున్న ధర్నా వద్దకు కమిషనర్ హాజరై గతంలో అనుకున్న ప్రకారం ఏరియాస్ విడుదలవారీగా చెల్లిస్తామని ఇతర సమస్యల పరిష్కారం కోసం అధికారులు యూనియన్ నాయకులతో జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేసి త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కమిషనర్ హామీతో మెరుపు సమ్మె తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు యూనియన్ నాయకులు ప్రకటించారు. ఇచ్చిన హామీలు అమలు జరగని యెడల నిరువదిక సమ్మెలోకి వెళ్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నల్గొండ పట్టణ కార్యదర్శి పెరిక కృష్ణ వర్కింగ్ ప్రెసిడెంట్ పేర్ల సంజీవ ఐ ఎన్ టియూసి జిల్లా నాయకులు కోటగిరి శేఖర్, కార్మికులు నాగుల. అరుణ, కృష్ణవేణి, సుగుణమ్మ, మాచర్ల సైదులు, నరసింహ, భాగ్యలక్ష్మి, కత్తుల పద్మ, తదితరులు పాల్గొన్నారు.

# దళిత అజెండాపై జాతీయ కన్వెన్షన్ జయప్రదం చెయ్యండి

**- ఆగష్టు 26, 27 హైదరాబాద్ వేదిక**
**- దళిత ఏజెండాపై జాతీయ కన్వెన్షన్**



నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఆగష్టు 24(తీన్మార్ న్యూస్): నల్లగొండ దొడ్డి కోమురయ్య భవన్ కేవిపిఎస్ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో జిల్లా ప్రధాకార్యదర్శి పాలడుగు నాగార్జున మాట్లాడుతూ దేశంలో 40 కోట్ల ఎకరాల భూమి ఉన్నా

దళితులకు భూమి దక్కలేదనీ రాజ్యాంగ రిజర్వేషన్లు అమలుకై ఉ ద్యమించనున్నట్లు తెలిపారు. దళిత ఏజెండాపై జాతీయ కన్వెన్షన్ ఆగస్టు 26, 27 తేదీల్లో హైదరాబాద్ టూరిస్ట్ ప్లాజాలో జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున తెలిపారు.

హైదరాబాదులో జరిగే సదస్సుకు వందకు పైగా దళిత సంస్థల లోని 300 మంది నేతలు హాజరవుతారని చెప్పారు. యుజిసి మాజీ చైర్మన్ థరూర్, ప్రముఖ సీనియర్ ఐఏఎస్ మాజీ అధికారి రాజశేఖర్ ల నాయకత్వంలో దళిత ఏజెండా కీ సంబంధించిన నోట్ రూపొందించి జాతీయ కన్వెన్షన్ ముందు ఉంచుతారనీ అన్నారు. దేశంలో 40 కోట్ల ఎకరాల భూమి ఉన్న కూడా సాగు భూమి లేని నిరుపేదలుగా దళితులు ఉన్నారనీ రాజ్యాంగంలో విద్యా ఉపాధి కల్పన కోసం పొందు పరిచిన రిజర్వేషన్లు అమలు కావడం లేదనీ ఆవేదన వ్యక్తంచేశారు. ప్రైవేటు రంగంలో రాజ్యాంగ హక్కుల మనుగడకే ప్రమాదం ఏర్పడిందనీ అన్నారు. నరేంద్ర మోడీ 9 ఏండ్ల పాలనలో దళితులపై పెద్ద ఎత్తున దాడులు పెరిగాయి. దళిత మహిళలపై హత్యలు, అత్యాచారాలు, నగ్న ఊరేగింపులు పెరుగుతున్న వాటిని అడ్డుకొని వారికి రక్షణ కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందను అన్నారు. విద్య , వైద్యం, తిండి, నివాసానికి ఇండ్లు, ఉపాధి వంటి అంశాల తో పాటుగా దళిత వాడల అభివృద్ధి గ్రామీణ ఉపాధి హామీ అమలు పెరుగుతున్న వలసలు,

కార్పొరేటీ కరణ- భారత రాజ్యాంగంపై మతోన్మాదుల దాడి - పర్యవసానాలు, ప్రభుత్వ ఉద్యోగుల ప్రమోషన్లలో రిజర్వేషన్లు అమలు, ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు అమలు, పారిశ్రామిక రంగ అభివృద్ధిలో దళితుల పాత్ర, ప్రభుత్వ రంగాన్ని బిజెపి ధ్వంసం చేస్తున్న తీరు, దళితుల రాజ్యాంగ హక్కులు - పాలకుల దాడి, భూ సమస్య - చట్టాలు - భూ సేకరణ, పునరావాసం, అంటరానితనం- కులవివక్ష, కులాంతర వివాహాలు చేసుకునే జంటలకు రక్షణ చట్టం వంటి అంశాలతో పాటు రాజ్యాంగ పరిరక్షణ కోసం విశాల ఉద్యమాల రూపకల్పనకు కార్యాచరణను రూపొందిస్తామనీ తెలిపారు. పత్రికా విలేకరుల సమావేశంలో కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి గాదె నరసింహ, బొల్లు రవీంద్ర కుమార్, గోపాలు, తదితరులు పాల్గొన్నారు. దళిత ఎజెండా పై జాతీయ కన్వెన్షన్ ను జయప్రదం చేయాలని ప్రతి ఒక్కరికి విజ్ఞప్తి చేశారు.

# అన్ని వర్గాలకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం

ఇబ్రహీంపట్నం, ఆగస్టు 23(తీన్మార్ న్యూస్): రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, బడుగు, బలహీన వర్గాల జీవితాల్లో సీఎం కేసీఆర్ వెలుగులు నింపుతున్నారని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు.

నియోజకవర్గ కేంద్రంలోని శాస్త్ర గార్డెన్స్ లో బీసీ బంధు పథకానికి ఎంపికైన 300 మంది లబ్ధిదారులకు 3కోట్ల రూపాయల చెక్కులను ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి పంపిణీ చేశారు. కులవృత్తులకు జీవం పోయడమే కాకుండా,ప్రతి కార్మికుడిని యజమాని చేయాలన్న లక్ష్యంతో సీఎం కేసీఆర్ బీసీ బంధు పథకం ద్వారా ఆర్థిక సహాయం అందజేస్తున్నారని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమములో గ్రంథాలయం చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, మున్సిపల్ ఛైర్ పర్సన్ కప్పరి స్రవంతి చందు, ఎంపీపీ కృపష్, వైస్ చైర్మన్ ఆకుల యాదగిరి, కౌన్సిలర్లు,



కమిషనర్, ఇతర ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు, తధితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బెస్ట్ సేవా సొసైటీ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు సత్కారాలు

**- సేవే ధ్యేయంగా అడుగులు ముందుకేస్తున్నా బెస్ట్ సేవా సొసైటీ**
**- ఫౌండర్ బుక్కాఈశ్వరయ్య**




రామన్నపేట, ఆగష్టు 23(తీన్మార్ న్యూస్): మండలంలోని కక్కిరేణి గ్రామ పారిశుద్ధ్య కార్మికులకు గతం లో శద్ధర్లు, చేతి గ్లౌజులు, శానిటేజర్స్, మాస్క్ లు విరివిగా పంపిణీ చేసినది విదితమే. పారిశు ద్ధ్య కార్మికుల సేవలను గుర్తించి వారికి ప్రోత్సాహంగా ఈ రోజు చిరు సత్కారం తలపెట్టారు. బెస్ట్ సేవా సొసైటీ ఆర్గనైజర్ వేముల సైదులు చేతుల మీదుగా జరిగిన ఈసత్కారాలు చిన్న బ్రతుకులకు భరోసా ఇచ్చే విధంగా గౌరవంతో కూడిన ఈ సత్కారాలు వారికి ఎంతో ఆనందాన్ని తెచ్చిపెట్టాయి. కరోనా సమయంలో కూడా వీది వీది తిరిగి శుభ్ర పరిచి మనం ఆరోగ్యంగా ఉండటానికి, గ్రామంలో వ్యాధులు ప్రబలకుండా అనుక్షణం చూసుకొనిన వీరు వారి కుటుంబాలను, వారి ఆరోగ్యాలను సైతం ఫణంగా పెట్టిన విషయం మనము గుర్తుపెట్టుకోక తప్పదు. ఇలాంటి కార్మికులకు ఎంత చేసినా తక్కువే అన్నారు. ఈ కార్యక్రమంలో కన్నెబోయిన యాదయ్య, ఈదులకంటి శివకుమార్, పిండి సైదులు, చిల్లా గోపాలు, భగవంతం, మైసయ్య, అరూరి బిక్షం, గ్రామపంచాయతీ సిబ్బంది జోగు కిషన్, కిన్నెర రమేష్, నరసింహ, బిక్షం, యశోద, కవిత, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ కార్యాలయాన్ని ప్రారంభించిన మంచిరెడ్డి కిషన్ రెడ్డి




ఇబ్రహీంపట్నం, ఆగస్టు 23(తీన్మార్ న్యూస్): రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం,

ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలోని 4వ వార్డులో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని జిల్లా పార్టీ అధ్యక్షులు, ఇబ్రహీంపట్నం అభివృద్ధి ప్రధాత ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ప్రారంభించారు. కాలనీ వాసులతో ఎమ్మెల్యే మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ యొక్క కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఆకుల యాదగిరి, కౌన్సిలర్లు యాచారం సుజాత రవీందర్,మంద సుధాకర్, బ్యాంక్ డైరెక్టర్ పుల్లయ్య, నాయకులు, బంటీ యూత్ ఫోర్స్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి పెళ్లికూతురికి ఎంపీటీసీ జ్యోతి అరవింద్ నాయక్ కానుక

యాచారం, ఆగస్టు 23(తీన్మార్ న్యూస్): యాచారం మండలం, మంథన్ గౌరెల్లి గ్రామానికి చెందిన పేదింటి పెళ్లికూతురికి ఎంపీటీసీ జ్యోతి అరవింద్ నాయక్ పెళ్లి కానుకగా ఆర్థిక సహాయం చేసి అండగా నిలిచారు. గ్రామానికి చెందిన కొట్టం సత్తయ్య ద్వితీయ కూతురు లావణ్య వివాహానికి ఎంపీటీసీ జ్యోతి అరవింద్ నాయక్ క్వింటాల్ బియ్యం పట్టు చీరను అందించి ఓ మేనమామలా తన ఔనత్యాన్ని చాటి చెప్పారు. ఈ సందర్బంగా ఎంపీటీసీ మాట్లాడుతూ భవిష్యత్తులో అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజలకు చేరువగా ఉంటానని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ గ్రామ అద్యక్షులు కడారి యాదయ్య, సత్యనారాయణ, కర్నాటి బుచ్చయ్య, సీత, రవి, నర్సింగ్, రాజు, వంశీ, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు పటాన్



అఖిల్ ఖాన్, అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 26న చేవెళ్ల లో జరిగే కాంగ్రెస్ పార్టీ ప్రజాగర్జన

**- ఇబ్రహీంపట్నం నుండి వేలాది గా తరలివెళ్ళాలి**
**- టీపీసీసీ ఉపాధ్యక్షులు మల్ రెడ్డి రంగారెడ్డి పిలుపు**



ఇబ్రహీంపట్నం, ఆగస్టు 23(తీన్మార్ న్యూస్): రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో ఆగష్టు 26 శనివారం రోజున మధ్యాహ్నం నిర్వహించే కాంగ్రెస్ పార్టీ ప్రజాగర్జన లో దళిత గిరిజన డిక్లరేషన్ ని ప్రకటిస్తామని, అట్టి సభకి కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే పాల్గొంటారని అట్టి సభ కి ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నుండి వేలాది గా తరలి వెళదామని టీపీసీసీ ఉ పాధ్యక్షులు మల్ రెడ్డి రంగారెడ్డి తెలియ చేశారు. అందుకు సంబంధించి బుధవారం రోజు తొర్రుర్ లోని మల్ రెడ్డి రంగారెడ్డి నివాసం లో నియోజకవర్గం ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి సమావేశానికి పరిశీలకురాలిగా టీపీసీసీ ఉపాధ్యక్షులు బండ్రు శోభరాణి రావడం జరిగింది. ఈ సందర్భంగా టీపీసీసీ ఉ పాధ్యక్షులు మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ తొమ్మిది సంవత్సరాల కెసిఆర్ పాలన లో దళితులను, గిరిజనులను నమ్మించి మోసం చేసిన చరిత్ర కల్వకుంట్ల కుటుంబానిది అన్నారు. దళిత ముఖ్యమంత్రి దళితులకు 3 ఎకరాల పంపిణి, దళితులకు డబుల్ బెడ్రూమ్ ఇల్లు,దళిత బంధు పేరుతో మోసం చేస్తున్నాడని ఆరోపించారు. గిరిజనులకు రిజర్వేషన్ ల పేరుతో గిరిజన తండాల పంచాయితీల కు నిధులు ఇవ్వకుండా కెసిఆర్ మాటలు చెప్తూ పాలన కొనసాగిస్తున్నాడని చెప్పారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లో దళితుల గిరిజన భూములు ప్రయివేటు సంస్థలకు ధారదత్తం చేసిన అసమర్థ ఎమ్మెల్యే కి ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయం అని అన్నారు. కావున చేవెళ్ల సభకి నియోజకవర్గంలో ప్రతి గ్రామం,ప్రతి వార్డు నుండి కాంగ్రెస్ శ్రేణులు వెళ్లాలని చెప్పారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ విజయం తథ్యం అని అన్నారు. ఈ యొక్క సమావేశం లో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, రాష్ట్ర,

జిల్లా, మండల నాయకులు, మండల మున్సిపల్ పార్టీ అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు పాల్గొన్నారు.

# తుర్కయంజాల్ మున్సిపాలిటీలో పర్యటించిన ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి





ఇబ్రహీంపట్నం, ఆగస్టు 23(తీన్మార్ న్యూస్): రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, తుర్కయంజాల్ మున్సిపాలిటీలోని బ్రహ్మణపల్లిలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో జిల్లా పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి పాల్గొన్నారు.

వివిధ పార్టీలకు చెందిన 20 మంది నాయకులు, కార్యకర్తలు అభివృద్ధికి ఆకర్షితులై మంచిరెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. తుర్కయంజాల్ మున్సిపాల్ కేంద్రంలోని 19వ వార్డులో శ్రీ విశ్వకర్మ సంఘం భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీ మంచిరెడ్డి కిషన్ రెడ్డి, అదనంగా భవన అభివృద్ధి కొరకు 10లక్షల రూపాయల మంజూరు చేసి పనులకు శంకుస్థాపన చేశారు. ప్రభుత్వం బీసీలకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై 19వ వార్డులో వివిధ పార్టీలకు చెందిన 100మంది విశ్వ బ్రాహ్మణ కుటుంబసభ్యులు, మహిళలు ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి సమక్షంలో భారత రాష్ట్ర సమితి పార్టీలో చేరారు.

# ముదిరాజులకు సీట్లు కేటాయించిన పార్టీకే మద్దతు

మక్తల్, ఆగస్టు 23(తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో రాబోయే ఎన్నికల్లో ముదిరాజులకు అత్యధికంగా సీట్లు కేటాయించిన పార్టీకే రాష్ట్రవ్యాప్తంగా బీసీ సంఘం మద్దతు ఇస్తుందని తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘం కార్యదర్శి రిషి కుమార్ అన్నారు. మక్తల్ పట్టణంలోని నల్ల జనమ్మ దేవాలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన ముదిరాజ్ సంఘం సమావేశానికి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ముదిరాజ్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా బుధవారం ఏర్పాటు చేసిన బీసీ సంఘం సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ ప్రకటించిన 115 మంది ఎమ్మెల్యేలలో ముదిరాజ్ కులానికి చెందిన వారికి ఒక్కరికి కూడా టికెట్ కేటాయించకపోవడంపై తీవ్రంగా మండిపడ్డారు.

ప్రతి రాజకీయ పార్టీలో ముదిరాజ్ సోదరులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని అన్నారు. ఎన్నికలు వచ్చే సమయానికి ముదిరాజ్ సోదరులకు ఉచిత హామీల పేరిట మోసం చేసి తమ కాలాన్ని వెల్లబుచ్చుకుంటున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజ్



సోదరులను గుర్తించి అసెంబ్లీ టికెట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నారాయణపేట జిల్లా అధ్యక్షులు సేలేటి వెంకటేష్, ఓబులాపూర్ మాజీ సర్పంచ్ తిమ్మప్ప, మాజీ కౌన్సిలర్ కారంపొడి శ్రీనివాసులు, వాకిటి, శ్రీనివాస్, దాసరి దొడ్డి నిరాటి లక్ష్మీనారాయణ, రవికుమార్ రామలింగప్ప, నర్సింలు, ఆంజనేయులు, శివకుమార్, రంగప్ప, వెంకటేష్, యాదప్ప, తదితరులు పాల్గొన్నారు

తీన్మార్
తెలుగు దినపత్రిక

## జోషిమఠ్ గుణపాఠాలు...

ఆదిశంకరాచార్యులు వారుదేశం నలుమూలలా నాలుగు మఠాలను స్థాపించారు. వాటిలో ప్రధానమైన ది కర్నాటకలోని శృంగేరీ కాగా, ఉత్తరాదిన జోషిమఠ్ ముఖ్యమైనది. జోషీర్ మఠ్కి కాలక్రమంలో జోషి మఠ్ అనే పేరు స్థిరపడింది. జోషి మఠ్కీ, సమీపంలోని భవనాలకు భద్రత లేదని 1976లోనే మిశ్రా కమిటీ ప్రభుత్వానికి సమర్పించిన నివేదికలో పేర్కొంది. హిమాలయ పర్వత సానువుల్లో ఉన్న ఈ మఠానికి ఆధ్యాత్మికంగా ఎంతో పేరు ఉంది. ఈ మఠాన్ని సంద ర్శిస్తే, కాశీ, రామేశ్వరం సందర్శన ఫలాన్ని పొందుతా మని హిందువుల నమ్మకం. కేదార్నాథ్, బదరీనాథ్లకు ఈ మఠం గేట్వే అంటే ముఖ ద్వారం వంటిది. ఈ మఠం ఇప్పుడు పగుళ్ళతో, ఏ క్షణంలోనైనా కూలిపోయే పరిస్థితి.ఏ ఒక్కరి వల్లనో, ఏ ఒక్క రోజులోనో జరిగింది కాదు. దశాబ్దాలుగా ఈ మఠాన్ని ప్రభుత్వాలు, పాలక మండళ్ళు నిర్లక్ష్యం చేస్తూ రావడం వల్ల ఈ పరిస్థితి ఏర్ప డింది. హిమాలయ పర్వత సానువుల్లో నెలకొని ఉన్న జోషి మఠ్ చేరడమే గొప్ప విజయంగా భావిస్తారు యాత్రికులు. ఎన్నో అవస్థలు పడినా అక్కడ సరైన వసతి సదుపాయం లేకపోవడం ఒక కారణమైతే, సరైన ఆదర ణ లేకపోవడం రెండో కారణం.జోషి మఠ్కి చారిత్రక, సాంస్కృతిక ప్రాధాన్యత ఉంది. కేదార్ నాథ్, బదరీనాథ్ యాత్రలు చేసేవారు ఈ జోషి మఠ్ని తప్పని సరిగా సందర్శిస్తారు.ఈ మఠాన్ని సందర్శించక పోతే తమ యాత్ర పూర్తి కాదని వారి నమ్మిక. ఏటా వేలాది మంది యాత్రికులు సందర్శించే ఈ పవిత్ర క్షేత్రాలకు తగిన రక్షణ లేదు. ఈ క్షేత్రాల స మీపంలోనే అక్రమ తవ్వకాలు, కట్టడాల నిర్మాణాలు జరుగుతున్నా యి. పర్వత సానువులపై ఏపాటి పట్టు ఉంటుందో ఊహించడం కష్టం కాదు. అయినప్పటికీ, అక్రమంగా ప్రభుత్వాలకు తెలియకుండా తవ్వకాలు జరుగుతున్నా యి. కొన్ని తవ్వకాలు అక్కడి అధికారుల ఆమోదంతోనే జరుగుతున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. ఈ క్షేత్రాలకు వచ్చే ఆదాయాన్ని వాటి పునరుద్ధరణ లేదా, జీర్ణోద్ధరణ కు ఖర్చు చేస్తే చాలు. కానీ, అలాకూడా జరగడం లేదు. మఠాలు, గుళ్ళు, గోపురాలకు వచ్చే ఆదాయంలో మూడొంతులు స్వాహా అవుతున్నట్టు ఆరోపణలు వస్తు న్నాయి. పైగా, ఇలాంటి పవిత్రమైన ప్రదేశాల వద్ద అసాంఘికమైన కార్యకలాపాలు జరుగుతున్నట్టు కూడా ఆరోపణలు తరచు వస్తున్నాయి.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చార్ధామ్ యాత్ర కోసం ఏర్పాట్లు చేస్తున్నారు. కానీ, పవిత్రమైన ఈ జోషిమఠ్ ప్రాంతం అభివృద్ధి కోసం కృషి చేయడం లేదని విమర్శించే ముందు, ఈ మఠ్ పాలక మండలి, రాష్ట్ర ప్రభుత్వం పాత్రను కూడా నిశితంగా పరిశీలించాల్సి ఉంది. అవిభక్త ఉత్తరప్రదేశ్లో ఈ మఠ్ నిర్లక్ష్యానికి గురి అయింది. ఉత్తరాఖండ్ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం దీనికోసం శ్రద్ధ తీసుకోవడం ప్రారంభించింది. అయితే, అప్పటికే ఈ ప్రాంతంలో భవనాలు పగుళ్ళు తీశాయి. పునాదులు గుల్లబారిపోయాయి. ఈ మఠం సమీపంలో 4,500 భవనాలు, ఇళ్ళు ఉండగా, వీటిలో 600 వరకూ బీటలు వారాయనీ, ఆ భవనాలు ఏ క్షణంలోనైనా కూలిపోవ చ్చని నిపుణులు నిగ్గు తేల్చారు. జోషిమఠ్ ప్రమాదకర పరిస్థితులలో ఉందని తెలియగానే ప్రధానమంత్రి నరేంద్రమోడీ రాష్ట్ర ముఖ్యమంత్రితోనూ, విపత్కర నివారణ విభాగం నిపుణలతోనూ చర్చలు జరిపి ఒక కమిటీని ఏర్పాటు చేశారు. జోషిమఠ్ సందర్శించేవారికి రక్షణ కల్పించేందుకు తక్షణ చర్యలకు, ప్రత్యామ్నాయా లను సూచించాలని నిపుణులను ఆదేశించారు. ఉత్తరా ఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్సింగ్ దామి ఇప్పటికే ఆ మఠాన్ని సందర్శించి నిపుణులతో చర్చించారు. జోషి మఠ్కి చారిత్రక, సాంస్కృతిక ప్రాధాన్యత ఉంది. కేదార్ నాథ్, బదరీనాథ్ యాత్రలు చేసేవారు ఈ జోషి మఠ్ని తప్పని సరిగా సందర్శిస్తారు. ఈ మఠాన్ని సందర్శించక పోతే తమ యాత్ర పూర్తి కాదని వారి నమ్మిక. ఏటా వేలాది మంది యాత్రికులు సందర్శించే ఈ పవిత్ర క్షేత్రాలకు తగిన రక్షణ లేదు. ఈ క్షేత్రాల స మీపంలోనే అక్రమ తవ్వకాలు, కట్టడాల నిర్మాణాలు జరుగుతున్నా యి. పర్వత సానువులపై ఏపాటి పట్టు ఉంటుందో ఊహించడం కష్టం కాదు. అయినప్పటికీ, అక్రమంగా ప్రభుత్వాలకు తెలియకుండా తవ్వకాలు జరుగుతున్నా యి. కొన్ని తవ్వకాలు అక్కడి అధికారుల ఆమోదంతోనే జరుగుతున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. ఈ క్షేత్రాలకు వచ్చే ఆదాయాన్ని వాటి పునరుద్ధరణ లేదా, జీర్ణోద్ధరణ కు ఖర్చు చేస్తే చాలు. కానీ, అలాకూడా జరగడం లేదు. మఠాలు, గుళ్ళు, గోపురాలకు వచ్చే ఆదాయంలో మూడొంతులు స్వాహా అవుతున్నట్టు ఆరోపణలు వస్తు న్నాయి. పైగా, ఇలాంటి పవిత్రమైన ప్రదేశాల వద్ద అసాంఘికమైన కార్యకలాపాలు జరుగుతున్నట్టు కూడా ఆరోపణలు తరచు వస్తున్నాయి. ఉత్తరాఖండ్లో సంభ వించిన వరదల్లో కేదార్నాథ్, బదరీనాథ్ ప్రాంతాలు రెండేళ్ళ క్రితం ఎంత దారుణంగా దెబ్బతిన్నాయో దృశ్య మాధ్యమాల్లో జనం అంతా వీక్షించారు. ఈ యాత్రకు వెళ్ళిన వారు వరదల్లో చిక్కుకోవడం ఒక ఎత్తు అయితే, వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించడం ఎన్డిఆర్ఎఫ్ వంటి కేంద్ర ప్రభుత్వ దళాలకు ఎంతో కష్టమైంది. జోషి మఠ్తో పాటు ఉత్తర కాశీ, నైనిటాల్ వంటి ప్రాంతాలకు ముప్పు ఉందని రెండు దశాబ్దాల నుంచి హెచ్చరిస్తున్నా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని కుమౌన్ యూనివర్శిటీ ప్రొఫెసర్ డాక్టర్ బహదూ ర్ సింగ్ తెలిపారు.జోషిమఠ్ ప్రాంతం కుంగిపోవడా న్ని జాతీయ విపత్తుగా ప్రకటించి కేంద్రం తక్షణ చర్యలు చేపట్టాలని ద్వారాకా పీఠాధిపతి దేశంలోని పలు హిందూ సంస్థలూ కోరాయి. పగుళ్ళు తీసిన ఇళ్ళల్లోని వారిని తాత్కాలికంగా పునరావాస కేంద్రాలకు తరలించారు. వారికి శాశ్వత ఆవాసాలు కల్పించాలి. ఇతర పనులనైనా పక్కనపెట్టి ఈ ప్రాంతంలో శాశ్వత నిర్మాణా ల విషయంలో ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోకపోతే మాట పడాల్సి వస్తుంది. యాత్రికులను అనుమతించ డంపై కూడా ప్రభుత్వం ఆచితూచి నిర్ణయం తీసుకోవాలి.

# టికెట్ల పంపకాల మీద ఉన్న శ్రద్ధ విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో లేదు

### – ఎబివిపి రాష్ట్ర వర్కింగ్ కమిటి సభ్యులు కందడి శ్రీరామ్

ఇబ్రహింపట్నం, ఆగస్టు 23(తీన్మార్ న్యూస్): ఇబ్రహింపట్నం నగరంలో ఎబివిపి ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర వర్కింగ్ కమిటి సభ్యులు కందడి శ్రీరామ్ మాట్లాడుతూ తెలంగాణ

రాష్ట్రంలో ఈ యొక్క రాష్ట్ర ప్రభుత్వానికి ఎమ్మెల్యే టికెట్ల పంపకాల మీద ఉన్న శ్రద్ధ విద్యారంగ సమస్య పరిష్కరించడానికి సమయం దొరకడం లేదని అన్నారు. గత నాలుగు సంవత్సరాల నుండి అనేక రకాల విద్యారంగ సమస్యలు ఉన్నప్పటికీ విద్యను నిర్వీర్యం చేసే విధంగా విద్యారంగం ఉన్నది అన్నారు.

తెలంగాణ రాష్ట్రంలో 15 లక్షల మంది పేద విద్యార్థులు ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ల మీద ఆధారపడి చదువుతుంటే, గత నాలుగు సంవత్సరాల నుండి ఒక్క రూపాయి కూడా విడుదల చేయని కారణంగా నిరుపేద విద్యార్థులకు విద్య దూరమయ్యే పరిస్తితి ఉందని అన్నారు. పెండింగ్లో 5300 కోట్ల రూపాయల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు పెండింగ్లో ఉన్నాయని అన్నారు. ఇప్పటికైనా ఈ ఒక్క రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేసి ఫీజు రీయింబర్స్మెంట్ కు చట్టబద్ధత



కల్పించాలని అని డిమాండ్ చేశారు. మరియు తెలంగాణ రాష్ట్రంలో 30 వేల ప్రభుత్వ పాఠశాలలు ఉంటే ఇప్పటికే సుమారుగా 8000 పాఠశాలలో మూసివేయడం జరిగిందని మండిపడ్డారు. ప్రస్తుతం 6300 పాఠశాలలు సింగిల్ టీచర్ తోని నడుస్తున్నాయని అన్నారు. 15000 టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని అన్నారు. సుమారుగా 525 మండలాలు ఉంటే 18 మంది మాత్రమే ఎం ఇ ఓ లు ఉంటే ప్రభుత్వ పాఠశాలల పర్యవేక్షణ ఏ విధంగా జరుగుతుందని అన్నారు. 300 గురుకుల పాఠశాలలకు పక్కా భవనాలు లేని పరిస్థితి ఉందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలలో మధ్యాహ్న భోజన పథకంలో ప్రతి విద్యార్థికి సంబంధించి ప్రభుత్వం ఎనిమిది రూపాయలు మాత్రమే ఖర్చు పెడుతుందని అన్నారు. ఒక్క విద్యార్థి కనీసం భోజనం చేయడానికి 60 రూపాయలు ఖర్చవుతున్న రోజుల్లో కేవలం ఎనిమిది రూపాయలతోని ఏ విధంగా భోజనం పెడతారు అని అన్నారు.

ఇప్పటివరకు ప్రభుత్వ పాఠశాలలో పూర్తిస్థాయి లో పాఠ్యపుస్తకాలు యూనిఫామ్స్ రాని కారణంగా చదివే విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా ఈ ఒక్క రాష్ట్ర ప్రభుత్వం ఎడ్యుకేషన్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుందని అన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడడానికి కీలక భూమికగ పోషించినటువంటి యూనివర్సిటీలను గాలికొదిలేసిన రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీలో ఉన్నటువంటి 75% సిబ్బందిని రిక్రూట్మెంట్ చేయాలని, కాస్మటిక్ చార్జీలను పెంచాలని అన్నారు. సంక్షేమ హాస్టల్లో తరచూ ఫుట్ పాయిజన్ అవుతున్న కేసులు దృష్టిలో పెట్టుకొని ప్రతి హాస్టల్ కి మెడికల్ సిబ్బంది అలర్ట్ చేయాలని అన్నారు. పెంచిన ఇంజనీరింగ్ ఫీజులను తగ్గించి పర్మిషన్ లేకుండా అక్రమంగా ఇంజనీరింగ్ అడ్మిషన్లు తీసుకున్నటు వంటి ప్రైవేట్ యూనివర్సిటీ లపై చర్యలు తీసుకోవాలనీ ఏబీవీపీ డిమాండ్ చేస్తుందని అన్నారు. ఖాళీగా ఉన్నటువంటి 191000 నోటిఫికేషన్లను విడుదల చేసి ఎలక్షన్లకు ముందే రిక్రూట్మెంట్ ప్రక్రియను పూర్తి చేయాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుంది. లేని యెడల రాబోయే రోజులలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ యొక్క కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ జాయింట్ సెక్రటరీ వంగ సంజీవ రెడ్డి, జిల్లా హాస్టల్స్ కన్వీనర్ జగదీష్, ఎస్ఎఫ్ఎస్ కన్వీనర్ సందీప్, శివ, గణేష్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిది చెక్కుల పంపిణీ

పెబ్బేరు, ఆగస్టు 23(తీన్మార్ న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఆరోగ్యం, సంక్షేమం కోసం అందించే సీఎం సహాయ నిధి చెక్కులను బుధవారం పెబ్బేరు మున్సిపాలిటీకి చెందిన సాధక బేగం 35వేలు, సమత 17వేల500,హేమంత్ కుమార్ 22వేల500 శ్రీ తేజ 30వేలు, సోఖరా 17,500 రూపాయల చెక్కులను వనపర్తి జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ నాయకులు ఎండి.మజీద్ ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి పంపిణీ చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ

ప్రభుత్వం ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వాటిని సకాలంలో అమలు చేస్తోందన్నారు. ప్రభుత్వం వికలాంగులకు,



వృద్ధులకు పెన్షన్ ఇవ్వడవే కాకుండా వారికి అండగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గోపిబాబు, మన్నెం తదితరులు పాల్గొన్నారు.

## బొడ్రాయి ప్రతిష్ఠాపన విరాళాల సేకరణ



మక్తల్, ఆగస్టు 23(తీన్మార్ న్యూస్): నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలో ఈనెల 25 26న నాభిశిల బొడ్రాయిల పున ప్రతిష్టాపన సందర్భంగా 16 వ వార్డులోనీ ఆనంపల్లి వీధిలో విరాళాల సేకరణ నిర్వహించారు. అనంతరం ఇట్టి విరాళాలాల మొత్తాన్ని బొడ్రాయి పునః ప్రతిష్ఠ కమిటీ అధ్యక్షుడు బాల్చేడ్ మల్లిఖార్జున్ కు అందించారు. ఈ కార్యక్రమంలో ఆనం కాలనీవాసులు లక్ష్మణ్, నరేందర్, బ్యాటరీ రాజు, డ్రైవర్ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## రాయుల సీటుతో రా...

### – నామినేషన్ కోసం సొంత డబ్బులు ఇచ్చిన కార్యకర్త



పాలేరు, ఆగస్టు 23(తీన్మార్ న్యూస్): నియోజకవర్గ ప్రజల దీవెనలతో కాంగ్రెస్ పార్టీ నుండి పాలేరు బరిలో నిలిచేందుకు ఎదురు చూస్తున్నట్టు రాయల నాగేశ్వరరావు తెలిపారు.

హైదరాబాద్ లో ఎమ్మెల్యే అభ్యర్థిత్వం కోసం దరఖాస్తు వేయనున్న రాయల నాగేశ్వరరావు అప్లికేషన్ ఫీజు కోసం కూసుమంచి మండలం గుర్వాయిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు నిమ్మల సుధాకర్ స్వచ్ఛందంగా 50 వేల రూపాయలు అందించారు.

కాంగ్రెస్ పార్టీ పాలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిత్వం కోసం రేపు హైదరాబాద్ లో దరఖాస్తు చేసుకునేందుకు టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు వెళ్లనున్నారు. ఈ సందర్భంగా రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ పాలేరులో మళ్లీ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. పాలేరు నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల తో కలిసి హైదరాబాద్ కు భారీగా తరలివెళ్లనున్నట్లు తెలిపారు.

## పాలేరు అసెంబ్లీ స్థానం కొరకు రాంరెడ్డి చరణ్ రెడ్డి దరఖాస్తు



పాలేరు, ఆగస్టు 23(తీన్మార్ న్యూస్): ఈ ఏడాది చివరిలో రానున్న ఎన్నికల్లో పోటీ పడేందుకు అభ్యర్థుల నుండి కాంగ్రెస్ పార్టీ దరఖాస్తులను ఆహ్వానిస్తున్న సందర్భంగా బుధవారం గాంధీ భవన్ లో యువ నాయకుడు రాంరెడ్డి శ్రీచరణ్ రెడ్డి తన దరఖాస్తును సమర్పించారు. వారి వెంట ఖమ్మం జిల్లా సీనియర్ నాయకులు, హరినాథ్ బాబు, బోడ వెంకన్న, యారాబోలు శ్రీను, కందుకూరి వెంకటనారాయణ, హఫీజుద్దీన్, దాసరి వెంకన్న, సురేష్ నాయక్, హరినాథ్, బెల్లంకొండ కిరణ్, మీరా బాయ్, జయ కాంత్, గోపి, నాగేంద్రబాబు, సాంబశివరావు, వినోద్ తదితరులు ఉన్నారు.


## మృతురాలి అంతక్రియలకు ఆర్థిక చేయూతనిచ్చిన్న మేఘారెడ్డి

పెబ్బేరు, ఆగస్టు 23(తీన్మార్ న్యూస్): పెబ్బేరు మండల పరిధిలోని కంచిరావుపల్లి గ్రామానికి చెందిన వడ్డే రాణి అనారోగ్యం చేత గుండెపోటుతో నిన్న మరణించగా, గ్రామ కాంగ్రెస్ నాయకులు వనపర్తి నియోజకవర్గ నేత మేఘారెడ్డికి సమాచారం చేరవేయగా, మానవతా దృక్పథంతో స్పందించిన మేఘారెడ్డి రూ.5000/- దహన సంస్కారాలు నిమిత్తం మృతురాలి కుటుంబానికి అందచేయలని పార్టీ శ్రేణులను కోరగా వారు వెళ్లి ఆర్థిక సహాయం చేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు రాములు, శ్యామ్ సుందర్ గౌడ్, ఎస్సి సెల్ మండల అధ్యక్షుడు భానుచందర్, జైపాల్ రెడ్డి, యూత్ నాయకులు రాజేష్, సాయి ప్రసాద్, మంగలి భాస్కర్, వడ్డే హనుమంతు, వడ్డే కృష్ణయ్య, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఉపాధ్యాయుడు దారుణ హత్య

కూసుమంచి, ఆగస్టు 23(తీన్మార్ న్యూస్): ప్రభుత్వ ఉపాధ్యాయుడిని గుర్తు తెలియని వ్యక్తులు గొంతు కోసి దారుణంగా హత్య చేసిన సంఘటన కూసుమంచి మండలం, ఈశ్వర మాదారం పంచాయతీలోని మంద నరసయ్య గూడెం గ్రామ సమీపంలోని చిన్న వాగు బ్రిడ్జి దగ్గర బుధవారం ఉదయం 9:30 గంటలకు బైరోజు వెంకటాచారి (53) రోజువారీగా తన బైక్ పై వెళుతుండగా వెనక నుండి కారుతో ఢీ కొట్టి కింద పడిపోయిన వెంకటాచారిని కత్తితో గొంతు కోసి హత్య చేశారు. ఈయన సూర్యాపేట జిల్లా, నడిగూడెం మండలం,



సిరిపురం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో పిఈటిగా పనిచేస్తున్నాడు. మృతుడు కూసుమంచి మండలంలోని నాయకన్ గూడెం

గ్రామానికి చెందిన వ్యక్తి మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. సమాచారం అందుకున్న ఖమ్మం రూరల్ ఏసిపి బసవ రెడ్డి, కూసుమంచి సర్కిల్ ఇన్స్పెక్టర్ కంది జితేందర్ రెడ్డి, ఎస్సై రమేష్ కుమార్,

సంఘటన ప్రదేశాన్ని పరిశీలించారు. హత్యకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## చంద్రయాన్ - 3 విజయవంతం కావాలి




నారాయణ్ పేట జిల్లా ప్రతినిధి, ఆగష్టు 23(తీన్మార్ న్యూస్): భారత శాస్త్రవేత్తలు ప్రయోగించిన చంద్రయాన్ –3నేటి సాయంత్రం 6: 04 ని" చంద్రుని పై విక్రమ్ ల్యాండర్ సురక్షితంగా దిగాలని కోరుతూ నారాయణ్ పేట జిల్లా లోని మక్తల్ నియోజక వర్గంలోని మాగనూర్ మండలం లోని నేరడ్ గం పాటశాల విద్యార్థులు శ్రీ సిద్ధ లింగేశ్వర విద్యాలయంలో విద్యార్థులు చంద్రయాన్ ఆకృతి లో కూర్చొని తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రములో విద్యాలయ నిర్వాహకులు, ప్రధాన చార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శిథిల భవనాలు.. ఆకతాయిలకు అడ్డాలు

కాగజ్నగర్:పట్టణంలోని ఈఎస్ఐ ఆసుపత్రి పరిధిలోని రెండు డిస్పెన్సరీలు, పలు వైద్య, సిబ్బంది క్వార్టర్లు నిర్వహణ లేక నిరుపయోగంగా మారడంతో అందులో యువత మత్తు పదార్థాలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. దీంతో పాటు సర్దార్బస్తీ ఏరియా- చింతగూడ సమీపంలోని ఓ ప్రభుత్వ పాఠశాల భవనం, ఆర్ఆర్ఓ కాలనీలోని క్వార్టర్లు శిథిలమయ్యాయి. పెట్రోల్పంపు ఏరి యా, బోరిగాం శివారు ప్రాంతాల్లోని పలువురు స్థిరాస్తి వ్యాపారులు ప్లాట్ల కోసం పిచ్చిమొక్కలను తొలగించి స్థలాన్ని చదును చేసి, క్రయవిక్రయాలు జరిపారు.

ఆ స్థలాల్లో నిర్మాణాలు లేక రాత్రి వేళల్లో ఆకతాయిలు అడ్డాలుగా మార్చుకున్నారు. మద్యం తాగడంతోపాటు, సిగరేట్లు, గంజాయి, జూదం ఆడుతుంటారు. దీంతో చాలామంది యువత వ్యసనాలకు బానిసవుతున్నట్లు సమాచారం. సమీపంలోని కాలనీవాసులు పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ, స్పందన కరవైనట్లు పలువురు ఆరోపిస్తున్నారు. పోలీసు ఉన్నతాధికారులు స్పందించి, పెట్రోలింగ్ ముమ్మరం చేసి ఆకతాయిల ఆటకట్టించాలని పట్టణవాసులు కోరుతున్నారు.

## ఖాన్ దొడ్డి లో నూతన పోలింగ్ కేంద్రం ఏర్పాటు




నారాయణ్ పేట జిల్లా ప్రతినిధి, ఆగష్టు 23(తీన్మార్ న్యూస్): జిల్లా కేంద్రంలోని మక్తల్ నియోజక వర్గంలోని కృష్ణ మండలం లోని ఖాన్ దొడ్డి గ్రామంలో నూతనంగా పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ శ్రీ కోయ హర్ష తెలిపారు. ఇంతకు ముందు గ్రామస్తులు 5 కిమీ నడుచు కుంటు ప్రక్క గ్రామం లో ఓటు హక్కు వినియోగించు కొనే గ్రామస్తుల పరిస్థితులను దృష్టి లో ఉంచుకొని నూతనంగా పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. నూతన పోలింగ్ కేంద్రం ఏర్పాటు సందర్భంగా గ్రామస్తులు కలెక్టర్ కు ధన్యవాదములు తెలిపారు.

## రిపోర్టర్ కిషన్ ను పరామర్శించిన టీజేయూ జిల్లా అధ్యక్షులు షానూర్



భువనగిరి రూరల్, ఆగష్టు 23(తీన్మార్ న్యూస్): వలిగొండ మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన బొల్లెపల్లి కిషన్ (రిపోర్టర్) మాతృమూర్తి బొల్లెపల్లి వెంకమ్మ అనారోగ్యంతో స్వర్గస్తులైనారు. ఈ సందర్భంగా బుధవారం రోజున తెలంగాణ జర్నలిస్టు యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ మరియు జిల్లా కమిటీ సభ్యులు స్వగ్రామం వెళ్లి పరమార్శించి, మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు చిన్నబత్తిని మత్యాస్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోపరాజు వెంకన్న, జిల్లా కార్యవర్గ సభ్యులు ఖాసీం, తదితరులు పాల్గొన్నారు.

## మహమ్మారితో ఒబెసిటీ సమస్యలు



భారత్‌లో కరోనా మహమ్మారి లాక్‌డౌన్ క్రమశిక్షణల నియమనిబంధనలతో దేశవాసులు ఇండ్లలోనే స్వీయ నిర్బంధాలు కావలసి వచ్చింది. ఊహించని మహమ్మారి విపత్తుతో మానవాళి మానసిక, శారీరక ఆరోగ్యాలను కోల్పోవలసిన అనివార్యత వెన్నాడింది. శారీరక కదలికలకు సంకెళ్ళు పడడం, అసాధారణ అనారోగ్య ఆహార పదార్థాలను హద్దులు మీరి తీసుకోవడంతో పిల్లలు, పెద్దల్లో స్థూలకాయ సమస్యలు ఎదురై జీవనశైలి రుగ్మతల పాలయ్యారని పలు సర్వేలు వెల్లడిస్తున్నాయి. ఇంటిలో టివీల ముం దు కూర్చోవడం, ఆన్‌లైన్ తరగతులకు హాజరుకా వడం, అత్యవసర ఆధునిక ప్రాసెస్డ్ ఫుడ్స్‌ను అతిగా మింగేయడం మనకు అలవాటై పోయింది. బిస్కెట్లు, కేకులు, బ్రెడ్స్, చాక్లెట్లు, చిప్స్, జంక్ ఫుడ్స్ లాంటివి తినడం సర్వసాధారణ మైంది. వివిధ సంస్థలు నిర్వహించిన సర్వే ఫలితాల్లో కరోనా లాక్‌డౌన్లు, కర్ఫ్యూ క్రమశిక్షణలతో శరీర బరువు ఒక్కొక్కరు కనీసం 1-20 కిలోల వరకు పెరగడంతో స్థూలకాయ సమస్యలు బయట పడుతున్నాయి. ఈ-ఆరోగ్య యాప్‌ల వేదికగా బరువు తగ్గడం, కొవ్వును కరిగించడం, డయట్ మేనేజ్‌మెంట్, పిల్లల్లో స్థూలకాయ సమస్యల గురించి జనుల సలహాలు తీసుకోవడం 550 శాతం వరకు పెరగడం గమనించారు. కరోనా అకాలంలో శారీరక కదలికలు తగ్గడం, తిండి పెరగడం, మానసిక ఒత్తిడిని అనుభవి ంచడం లాంటి సమస్యల వల్ల శరీరంలో కొవ్వు పేరుకుపోవడంతో బరువు అసాధారణంగా పెరగడం, ఒబేసిటీ సమస్యలు ఎదురు కావడం నేటికీ కనిపిస్తోంది. జిమ్‌లు, స్విమ్మింగ్ పూల్స్, క్రీడా మైదానాలు అందుబాటులో లేకపోవడమే కాకుండా జోమోటో, స్విగ్గీ ఈ-కంపెనీలు ఆహార పదార్థాలను ఇంటికి సులభంగా సరఫరా చేయడం తో స్థూలకాయ రుగ్మతలు ఊపందుకు న్నాయి. 2018లో జోమోటో సరఫరా ఆర్డర్లు 30.6 మిలియన్లు ఉండగా, 2020లో అమాంతం 403 మిలియన్లకు పెరగడం గమనించారు. 2/3 టయర్ నగరాల్లో కూడా బిర్యానీలు, బట్టర్ నాన్స్, దోసాలు, చాకొలేట్ కేకు లు, గులాబ్ జమ్ లాంటి ఆహార పదా ర్థాల ఆర్డర్లు లాక్‌డౌన్‌లో విపరీతంగా పెరగడం గమనించారు. మ్యాగీ నూడుల్స్, బిస్కెట్లు, నమ్కీన్‌ల అమ్మకాలు అధిక శాతం పెరగడంతో స్థూలకాయ రుగ్మత ఏర్పడింది

# బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన వేముల

**ఆపద్బాంధవుడికి అండగా కదిలిన నకిరేకల్ ప్రజానీకం**

- వీరేశం తో పాటు పలువురు సర్పంచ్ ,ఎంపిటీసీ, ముఖ్య నాయకులు
- పదవి లేకున్న అనునిత్యం ప్రజలలోనే ఉన్నా వేముల
- ఉద్యమద్రోహులకు, అమ్ముడుపోయే నాయకులకు ఇదే చివరి పాలన
- నమ్మకాన్ని ఓడించారు కానీ ప్రజల్లో ఓడించలేరు
- ఏ పార్టీలో చేరాలనే త్వరలో ప్రకటిస్తా: వేముల





నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఆగష్టు 23(తీన్మార్ న్యూస్): జిల్లాలోని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం నిర్వహించిన నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంని బుధవారం నాడు నకిరేకల్ పట్టణంలోని శ్రీనివాస పంక్షన్ హాలో సుమారుగా 10 వేల మంది అనుచర బలంతో నిర్వహించగా నియోజకవర్గ పరిధిలోని ఉన్న సర్పంచ్ లు, యంపిటిసిలు వివిధ హోదాలో ఉన్న ప్రజాప్రతినిధులు, నాయకులు తమ పార్టీకి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ
దోపిడీ పీడన నుండి పుట్టి సమానత్వంతో కొట్లాడి గాయపడ్డ మనిషిగా మాట్లాడుతున్న, ఎగిసి పడ్డ దుఖం:ని గుండెల్లో దాసి పెట్టుకొని మాట్లాడుతున్నా, ఇది నా ఒక్కని బాధ కాదు టిఆర్ఎస్ జెండాను పట్టిన ప్రతీ ఒక్కరి బాధ, 86 వేల మంది ఆవేదన పుట్టేడు దుఃఖం భరీస్తూ ముందుకు వెళ్లిన అధిష్టానంని ఏ ఒక్కరోజు కూడా నింద ను వేయలేదు. ఈ జిల్లా నాయకత్వంనికి వేముల వీరేశం అనే వ్యక్తి ఏమీ చేసాడని అంటే, నకిరేకల్ నియోజకవర్గం ఉద్యమ కాలంలో జిల్లా ఉద్యమానికి చేయు తనిచ్చింది.



ఉద్యమ కాలంలో అర్థరాత్రి కూడ జైలుకు వెళ్ళాము, లోంగే తత్వం అమ్ముకునే తత్వం నకిరేకల్ ప్రజలకు ఉండదు. నేను ఎమ్మెల్యే గెలిచిన త్వరతా నియోజకవర్గంలో అనేక పనులు చేసా, వాస్తవాలను నాయకత్వ చూడకపోతాద అన్ని 4 సంవత్సరాలు ఓపిక పట్టిన తెలంగాణ ఉద్యమం జరుగుతున్నపుడు అనేక ఉద్యమాలు చేసి జైలు పాలైనాము.
నల్గొండ నియోజకవర్గం, నాగార్జున సాగర్ నియోజకవర్గంలో ఎందుకు ఇద్దరు, ముగ్గురిని ప్రోత్సహిస్తున్నావు. ముఖ్యమంత్రి స్టేడియంలో పెద్ద పదవి ఇస్తా అన్నపప్పటి నుండి నేటి వరకు నన్ను ఎంతో ఇబ్బంది గురిచేశారు. ప్రజలు ఆలోచిస్తురు.. ఏవరు ఏమి లేనినాడు ఈగ వాలకుండా చుసాము. మీకు మనస్సుకు ఉందా లేదా... పదవులు కాదు మనిషి మనిషిగా చూడాలి. ఈ నియెజకవర్గంలో మహిళకు రక్షణ లేదు, జనంలో ఉంటా జనంమే నాసంపద, నేను బ్రతీకి ఉన్నంత కాలం ప్రజల కోసమే మాట్లాడుతా



సేవ చేయడం కోసమే రాజకీయాలకు వచ్చా, ఆలోచనా ఎక్కువ ఉండాలి అవేశం తక్కువ ఉండాలి. నా కావాలిసింది నియెజకవర్గ ప్రజల సేవ అందుకే ఎమ్మెల్యే గా పోటీ చేస్తా..మన గెలుపే పరిష్కారం, నాకు నా ప్రజలే బాసులే, నేను మీ మనిషిని నన్ను సాదుకుంటార.. సంపుకుంటార ఉద్యమ ద్రోహులు మీ చుట్టూ ప్రయాణిస్తున్నారు. జిల్లా మంత్రికి సవాల్ చేస్తున్న నా కొడుకుని నా కార్యకర్తలను అవతలి వాళ్ళ కొడుకును వాళ్ళ కార్యకర్తలను నిలబెట్టి నార్కో టెస్టులు చేయాలి. ఎవరు గంజాయి తాగుతున్నారో తేలిపోతుంది ఈ సవాలకు సిద్దమేనా అని ప్రశ్నించారు. సోషల్ మీడియాలో సిగ్గు లేకుండా పోస్టులు పెడుతున్నారు. కుటుంబ విలువ తెలియని వ్యక్తి, చేసుకున్న పెళ్ళాన్ని గౌరవించలేనివాడు నా గురించి మాట్లాడుతున్నాడు. నా ఆస్తుల గురించి భూముల గురించి దమ్ముంటే చర్చకు రావాలి. తాగుబోతుల తాట తీయడానికే నక్సలిజం లో పని చేశా,పార్టీ కోసం రాష్ట్రవ్యాప్తంగా తిరిగి పనిచేశాను.
పైసల కోసం నేను ఎన్నడూ అమ్ముడుపోలేదు, ఈ రోజు నుండి బిఆర్ఎస్ పార్టీని వదిలేస్తున్నా, నాకు ఎవరు హైకమాండ్ లేరు ప్రజలే నాకు న్యాయ నిర్ణేతలుగా ఉండాలి, మీ అభీష్టం మేరకే నిర్ణయం తీసుకుంటాను. త్వరలో రాజకీయ నిర్ణయం తీసుకుంటా అని వేముల అన్నారు.
ఈ కార్యక్రమంలో బిసి. ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ పూజర్ల శంబయ్య తోపాటు దాదాపుగా 90 మంది ఎంపిటీసీలు, సర్పంచ్ లు ,పిఏసిఎస్ డైరెక్టరలు, కౌన్సిలర్లు, వార్డ్ మెంబర్ లు ప్రస్తుత ప్రజాప్రతినిధులు మరియు మాజీ ప్రజాప్రతినిధులు, అన్ని విభాగాల నాయకులు పెద్ద ఎత్తున మూకుమ్మడిగా రాజీనామా చేశారు.



# నారుమడి.. రైతుల్లో అలజడి

కాసిపేట:రాష్ట్రంలో రైతులకు వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు 24 గంటల పాటు ఇస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్నా ఆచరణలో ఆ పరిస్థితి కనిపించడం లేదు. ప్రస్తుతం రోజుకు 8 గంటలే సరఫరా అవుతోందని, పంటలు సాగు చేసుకున్న రైతుల్లో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒకే బోరుబావి నమ్ముకున్న రైతులకు పంటకు నీరు అందక తిప్పలు పడుతున్నారు. మరికొంత మంది ఏకంగా సాగు తగ్గిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా యాసంగిలో దాదాపు 98,000 ఎకరాల్లో వరి సాగు చేస్తున్నారు. ఇందులో బోరుబావులను నమ్ముకొని దాదాపు 44 వేల మంది రైతులు ఉన్నారు. వీరిలో ఒకే బోరుబావితో పది ఎకరాల వరకు సాగు చేసుకుంటున్న రైతులు ఉన్నారు. వీరికి రోజుకు 8 గంటల విద్యుత్తే వస్తుండటంతో సాగు నీరు అందక ఇబ్బంది పడుతున్నారు. ఇప్పుడు అందిస్తున్న విద్యుత్తుతో రెండు ఎకరాలకు నీరు అందడమే గగనం అవుతుందని చెబుతున్నారు. జిల్లాలో యాసంగి వరి సాగు బోరుబావులపైనే ఎక్కువ సాగవుతోంది. ఇప్పటికే రైతులు వరి నాట్లు వేసేందుకు సిద్ధమయ్యారు. నారు మడులు సిద్ధం చేయడానికి దుక్కి దున్నడం పనులు చేపడుతున్న రైతులకు నీరు అందక తిప్పలు పడుతున్నారు. రోజుకు 8 గంటల విద్యుత్తు సరఫరాతో ఎకరం నారు మడులకే నీరు అందుతుందని చెబుతున్నారు. దీంతో పనుల్లో ఆలస్యం అవుతుందని ఆవేదన చెందుతున్నారు. రానున్న వేసవి కాలంలో ఎండలు తీవ్రతరం అవుతుంటే మరింత నీటి వినియోగం పెరుగుతోంది. చివరకు నీటి ఎద్దడి ఏర్పడితే పంట దిగుబడిపై ప్రభావం చూపుతుందని చెబుతున్నారు. వీటితో సాగు సైతం తగ్గే అవకాశం లేకపోలేదు. ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం



5.30 గంటలకు త్రీఫేజ్ విద్యుత్తు సరఫరా చేస్తున్నామని నెన్నెల ఏఈ మల్లయ్య తెలిపారు. ఉన్నతాధికారుల నుంచి వచ్చే సమాచారం మేరకు విద్యుత్తు సరఫరా చేస్తున్నామన్నారు. నాకున్న నాలుగు ఎకరాల్లో వరి సాగు చేస్తున్న గతంలో 24 గంటల విద్యుత్తు సరఫరా అయ్యేటప్పుడు మూడు రోజుల్లో నాటు వేయడం పూర్తయ్యేది. ఇప్పుడు విద్యుత్తు సమస్య ఏర్పడటంతో పొలం దుమ్ము చేయడానికి దాదాపు 15 రోజుల సమయం పట్టింది. నాటుకే 15 రోజుల సమయం పట్టింది. దీంతో నారు ముదిరి దిగుబడిపై ప్రభావం చూపే అవకాశముంది. వచ్చే వేసవికాలంలో నీరు ఎక్కువ అవసరం ఉంటుంది. ప్రభుత్వం దృష్టి సారించి 24 గంటల విద్యుత్తును అందించాలని కోరుతున్నా.

# సామాన్య భక్తులకు భరోసా ఏది?



ముథోల్(బాసర):అక్షర శ్రీకారాలతో పాటు అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో అధికార యంత్రాంగం సరిగ్గా పనిచేయడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. సంవత్సరానికి రూ.కోట్ల ఆదాయం వస్తున్నా అభివృద్ధి విషయంలో దృష్టి సారించకపోవడంతో భక్తులు ఇబ్బందులుపడుతు న్నారు. రెండు రోజుల్లో అమ్మవారి జన్మదినమైన వసంతపంచమి వేడుకలు ప్రారంభం కానున్నాయి. ఈసారి గత ఏడాది కంటే ఎక్కువ మంది భక్తులు వచ్చే అవకాశం ఉంది. అధికారులు ఎలాంటి ఏర్పాట్లు చేయలేదు. ఈసారి కూడా భక్తులకు ఇబ్బందులు తప్పేలా లేవు. నిత్యం వందలాది భక్తులు వచ్చి అమ్మవారి ఆలయంలో కనీస వసతులు కరవయ్యాయి. వసతి, తాగునీరు, విశ్రాంతి సముదాయాలు, మూత్రశాలలు, మరుగుదొడ్లు పూర్తిస్థాయిలో అందుబాటులో లేకపోవడంతో వచ్చిన భక్తులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఆలయ ప్రాంగణంలో తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ఆలయాలఆర్థిక సహకారంతో వందగదులు, మరో పది విశ్రాంతి భవనాలున్నాయి. ఉత్సవాల సందర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చే వీఐపీలు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు గదులు, విశ్రాంత భవానాలను కేటాయిస్తుండగా.. సామాన్య భక్తులకు గదులు దొరక్క ఆరు బయటనే ఉండాల్సిన పరిస్థితి. డబ్బున్నవారు ఆలయ గదులుఅందుబాటులో లేకపోవడంతో ప్రైవేట్ లాడ్జిలో బస చేస్తున్నారు. ఆలయానికి వచ్చిన భక్తులకు క్యూలైన్లలోనూ కనీసం తాగునీరు సరఫరా చేయడం లేదు. దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూలా నక్షత్రం రోజు భక్తులకు నీళ్లు, పాలు ఉదయం ప్రారంభించి మధ్యాహ్నం నిలిపేయడంతో భక్తులు ఇబ్బందులు పడ్డారు.

# మత్స్య శాఖకు మచ్చలు

ఖమ్మం: ఖమ్మం జిల్లాలో అధికారులు మొదలు కింది స్థాయి సిబ్బంది వరకూ కొంతమంది వ్యవహార శైలితో శాఖకు అవినీతి మచ్చలు అంటుకుని వదలడం లేదు. ఇటీవలి ఏసీబీ సోదాలు, అధికారుల సస్పెన్షన్లకు కారణమైన ఘటనలకు తోడు ఇంకా శాఖలో అనేక అవకతవకలు చోటుచేసుకుంటున్నాయన్న ఆరోపణలున్నాయి. పర్యవేక్షణ లేకపోవడంతో ఈ పరిస్థితి తలెత్తింది. పూర్వ ఖమ్మం జిల్లాలో మత్స్య శాఖకు వైరా డివిజన్ కీలకం. వైరా జలాశయంలో నిషేధిత సమయంలో చేపల వేటకు అనుమతి ఇచ్చే క్రమంలో సొసైటీ ప్రతినిధుల నుంచి నగదు డిమాండ్ చేసి, వారం క్రితం ఏకంగా మత్స్యశాఖ అభివృద్ధి అధికారి (ఎఫ్‌డీవో) బుజ్జిబాబు సస్పెండ్ అయ్యారు. కాంట్రాక్టు ఉద్యోగి మురళీని శాశ్వతంగా తొలగించారు. కీలక అధికారి సస్పెండ్ కావడంతో ఇక్కడ ఇన్‌ఛార్జిగా ఏడీని నియమించారు. ప్రస్తుతం వైరా కేంద్రంగా శాఖాపరంగా చేపట్టాల్సిన ముఖ్య కార్యక్రమాలున్నాయి. ఖమ్మం, భద్రాద్రి జిల్లాల పరిధిలో చేపపిల్లల ఉత్పత్తి చేసే ఏకైక కేంద్రం వైరా. ఏటా మూడు కోట్ల చేపపిల్లల ఉత్పత్తి లక్ష్యం ఉంటుంది. దీంతోపాటు కొరమీను ఉత్పత్తికి రాష్ట్ర స్థాయిలోనే ఇక్కడి కేంద్రాన్ని ఎంపిక చేశారు. గత వర్షాకాల సమయంలో ఇక్కడ కొరమీను చేపపిల్లల ఉత్పత్తి విజయవంతమైందని అధికారులు ప్రకటించారు. కానీ ఎంతమేరకు సత్ఫలితాలు ఇచ్చిందన్న విషయంలో స్పష్టత లేదు. భువనేశ్వర్‌లోని జాతీయ మంచినీటి చేపల ఉత్పత్తి కేంద్రం(సిఫా)తో ఒప్పందం చేసుకుని అక్కడ నుంచి వచ్చిన శాస్త్రవేత్తల సూచనలతో ఈ ఉత్పత్తి చేశారు. రాబోయే వర్షాకాలంలో ఈ ఉత్పత్తి మళ్లీ చేయాలి. దీనికి తోడు సాధారణ బంగారుతీగ, కట్ల, రోహు వంటి చేపపిల్లల ఉత్పత్తి సైతం చేపట్టాల్సి ఉంది. చేపపిల్లల ఉత్పత్తికి ఈసరికే అవసరమైన వనరులు, చేపల తొట్లు, ఇతర ఏర్పాట్లు చేసుకోవాలి. పూర్తి స్థాయిలో దిగుబడి సాధనకు కావాల్సిన కసరత్తు చేపట్టాలి. వైరాలో ప్రస్తుత పరిస్థితి భిన్నంగా ఉంది. సిబ్బంది



లేకపోవడంతో వసతులు కనుమరుగైనా గాడినపెట్టే వారు లేరు. ముఖ్యమైన అధికారి లేకపోవడంతో పాటు కింది స్థాయి పోస్టులు ఖాళీగా ఉండటంతో పరిస్థితి చక్కబడటం లేదు. జిల్లా వ్యాప్తంగా కొద్ది రోజులుగా సభ్యత్వాల నమోదు కోసం మత్స్యకారులకు పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈ విషయంలోనూ భారీ అవకతవకలు, అవినీతిని ప్రోత్సహించే చర్యలకు ఊతమిస్తున్నారనే ఆరోపణలున్నాయి. పర్యవేక్షించాల్సిన అధికారులు మిన్నకుంటున్నారు. సొసైటీల పరిధిలో ఉన్న చేపల చెరువుల్లో చేపల వేటకు అనుమతి కోసం నగదు డిమాండ్ చేస్తున్నారు. సభ్యత్వాలు ఇచ్చేందేకు ప్రతిభా పరీక్ష నిర్వహించాలి. ఇందుకు కూడా నగదు డిమాండ్ చేస్తున్నారు. అంతటా ఇదే పరిస్థితి. మత్స్యశాఖ పరంగా అనేక సమస్యలున్నాయి. ఇటీవల అధికారుల వేటు నేపథ్యంలో మరో అధికారిని ఇవ్వాలని కోరాం. రాబోయే సీజన్‌లో చేపల ఉత్పత్తితో పాటు కొరమీను ఉత్పత్తి కీలకంగా ఉండనుంది. కానీ వసతులు లేవు. గత సీజన్‌లో కొరమీను విజయవంతమైందని చెప్పినా ఏ స్థాయిలో ఉందో స్పష్టత లేదు. ఆరోపణలు రాకుండా చర్యలు తీసుకుంటాం.

# జాబ్‌కార్డుతో ఆధార్ అనుసంధానం..

ఆసిఫాబాద్,:ఉపాధిహామీ పథకంలో పారదర్శకత కోసం కేంద్రం తాజాగా మరో మార్పు చేసింది. కూలీల జాబ్‌కార్డును ఆధార్‌తో అనుసంధానం చేసుకోవాలని ఆదేశిం చడంతో అధికారులు ఆ దిశగా చర్యలు మొదలుపెట్టారు. జిల్లాలో ప్రస్తుతం తపాలాశాఖ, బ్యాంకులద్వారా కూలీ డబ్బులు చెల్లిస్తున్నారు. తపాలా చెల్లింపుల్లో ఆలస్యం జరుగుతుం డటం, ఒక్కోసారి ఇతర ఖాతాల్లో డబ్బులు జమ కావడం వంటివి జరుగుతున్నాయి. ఇలాంటి పొరబాట్లకు అడ్డుకట్ట వేసేలా కేంద్రం ఆధార్ అనుసంధాన చెల్లింపు విధానాన్ని తెరపైకి తెచ్చింది. ఫిబ్రవరి నుంచి కొత్త విధానంలోనే చెల్లింపులు జరిగేలా ఆదేశాలు జారీ చేసింది. ఉపాధిహామీ పథకం అమలులో పారదర్శకత కోసం ఇప్పటికే పలు సంస్కరణలు చేపట్టింది. తాజాగా కూలీ డబ్బులు చెల్లింపు విషయంలో ఆధార్ అనుసంధానం తప్పనిసరి చేసింది. మొదట ఉపాధి పనులకు వచ్చేవారి జాబ్‌కార్డుల్లోని సభ్యులకు సంబంధించి అనుసంధానం చేయాలని ఆదేశించింది. జిల్లాలో 1,80,500 మంది కూలీలకు మొదట అనుసంధానం చేయాలని లక్ష్యం నిర్దేశించింది. దీంతో క్షేత్ర సహాయకులు, సాంకేతిక సహాయకులు, మేట్లు కూలీల ఆధార్, జాబ్‌కార్డుల వివరాల సేకరణలో నిమగ్నమయ్యారు. ఇప్పటి



వరకు 1,19,081 మందివి అనుసంధానం కోసం అంతర్జాలంలో నమోదు చేశారు. ఇంకా 56,654 మందివి నమోదు చేయాల్సి ఉంది. మృతిచెందిన వారి వివరాలను తొలగిస్తున్నారు. ఈ నెల చివరి వరకు ఇవి పూర్తయితే.. వచ్చేనెల నుంచి ఆధార్ అనుసంధాన విధానంలో కూలీ డబ్బుల చెల్లింపులు జరుగుతాయి. అనుసంధానం కాకుంటే నిలిచిపోయే అవకాశం ఉంది. జిల్లాలో మేజారిటీ కూలీలకు తపాలాశాఖ ద్వారా ఉపాధి కూలీ డబ్బులు చెల్లిస్తున్నారు.

# ఆక్సిజన్ ప్లాంటు పూర్తయ్యేదెన్నడో?




భైంసా : ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు ప్రభుత్వం వైద్య సేవలను విస్తృతం చేసేందుకు రూ.కోట్లు వెచ్చించి అవసరమైన సదుపాయాలు కల్పిస్తోంది. కాని అధికారుల అలసత్వంతో ఇది ఆచరణ సాధ్యం కావడం లేదని తెలుస్తోంది. ముథోల్ నియోజకవర్గంలో అత్యుత్తమ సేవలందిస్తూ ప్రశంసలు అందుకుంటున్న భైంసా ప్రభుత్వ ప్రాంతీయ ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది ఉండగా సరైన సౌకర్యాలు లేక వైద్యులు, రోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిత్యం వందలాది మంది రోగులు వచ్చే వంద పడ కల ఏరియా ఆసుపత్రిలో ఆక్సిజన్ అందుబాటులో లేక ఊపిరి పీల్చు కోలేక పోతున్నారు. ఎక్కడ ప్రమాదాలు జరిగినా, ఇతర అనారోగ్య ఆపద వచ్చినా అత్యవసర చికిత్స కోసం రోగులను ఇక్కడికి తరలిస్తున్నా రు. పలు సందర్భాల్లో వైద్యులు, సిబ్బంది క్లిష్టమైన పరిస్థితుల్లో రోగులకు శస్త్ర చికిత్సలను విజయవంతంగా నిర్వహించి ప్రాణాలు కాపాడుతున్నారు. ప్రాణవాయువు సౌకర్యం లేక ఐసీయూ అందుబాటులోకి రావడం లేదు. అత్యవసరమైన సందర్భంలో రోగులకు ఇతర ప్రాంతాలకు తరలించాల్సి వస్తోంది.

# పర్యావరణ హితం.. సింగరేణిలోనే ప్రథమం



సెంటినరీకాలనీ:సింగరేణి కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్ల(సీహెచ్‌పీల) నుంచి వెలువడే బొగ్గుతో దుమ్ము, ధూళి విపరీతంగా వెలువడుతుంది. దీంతో పరిసర ప్రాంతాల వారికి శ్వాసకోశ సమస్యలతో పాటు వాతావరణ కాలుష్యం పెరుగుతోంది. ఈ నేపథ్యంలో సమస్య నివారణకు యాజమాన్యం సరికొత్త విధానం అమలు చేస్తోంది. గనుల నుంచి వెలువడుతున్న బొగ్గును ఒక చోటుకు చేర్చి వ్యాగన్లు, సైలో బంకర్ల ద్వారా ఇతర ప్రాంతాలకు తరలించే చోటునే కోల్ హ్యాండ్లింగ్ ప్లాంటు అంటారు. ప్రస్తుతం సీహెచ్‌పీల నుంచి దుమ్ము ఇతర ప్రాంతాలకు విస్తరించకుండా నీటిని చల్లించడం, చుట్టూ పచ్చటి కవర్లను కట్టడం వంటి పనులు చేస్తున్నారు. ఈ చర్యలతో సమస్య పూర్తి స్థాయిలో పరిష్కారం కావడం లేదు. ఈ నేపథ్యంలో సింగరేణిలోనే మొదటిసారిగా రామగుండం-3 డివిజన్‌లోని ఓసీపీ-1 సీహెచ్‌పీలో పర్యావణ హితంగా మూడు దశల్లో మొక్కల పెంపకానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రయోగాత్మకంగా చేపడుతున్న ఈ కార్యక్రమం సత్ఫలితాలిస్తే మిగతా సీహెచ్‌పీల్లో అమలు చేయాలని యాజమాన్యం భావిస్తోంది. ఆర్జీ-2 పరిధిలోని ఉపరితల గని(ఓపెన్‌కాస్టు)-1లో 4 మిలియన్ టన్నుల బొగ్గును వెలికితీసేందుకు కేంద్ర బొగ్గు మంత్రిత్వశాఖ అనుమతి ఇచ్చింది. దీనికి అదనంగా సింగరేణి యాజమాన్యం మరో మిలియన్ టన్నుల బొగ్గును ఉత్పత్తి చేసింది. అదనపు ఉత్పత్తికి గాను పర్యావరణ అనుమతి కోసం 2021 మార్చి 25న సెంటినరీకాలనీలో ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు. సంబంధిత నివేదికను కేంద్ర అటవీ, పర్యావరణ మంత్రిత్వ శాఖకు అందించారు. అయితే లక్ష్యానికి మించి బొగ్గును ఉత్పత్తి చేయడం వల్ల దెబ్బతిన్న పర్యావరణాన్ని సమతుల్యం చేసేందుకు ఓసీపీ-1తో పాటు పరిసర గ్రామాల్లో మొక్కలు నాటాలని కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ సింగరేణికి ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు రూ.3.60 కోట్లతో ఓసీపీ-1 సీహెచ్‌పీతో పాటు పరిసర జూలపల్లి, ముల్కలపల్లి, పన్నూరు, రత్నాపూర్, నాగేపల్లి గ్రామాల్లో మొక్కలు నాటడం, ఇంకుడుగుంతలు, చెక్‌డ్యాంలు, సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసింది. సీహెచ్‌పీ నుంచి వెలువడే దుమ్ము పరిసర గ్రామాలకు విస్తరించకుండా మూడు దశల్లో మొక్కలు పెంచనున్నారు. ఇందులో భాగంగా సీహెచ్‌పీ సమీపంలోని ఖాళీ స్థలంలో 400 మీటర్ల మేరకు మూడు వరుసల్లో మొక్కలు నాటుతారు. ఇందులో భాగంగా ఇప్పటికే దాదాపు 80 శాతం కందకం తవ్వకం పూర్తయ్యాయి. ఇందులో మొక్కలు నాటేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. పరిసర గ్రామాలకు దుమ్ము విస్తరించకుండా 30 మీటర్ల ఎత్తు పెరిగే సరుగుడు, నారవేప, రావి, వెదురు, జామాయిల్, బూరుగ, తెల్లమద్ది, మర్రి మొక్కలను మూడు వరుసల్లో పెంచనున్నారు. ఓసీపీ-1లో సరికొత్తగా చేపట్టిన మూడు దశల మొక్కల పెంపకంపై పరిసర గ్రామాల ప్రజల్లో ఆసక్తి నెలకొంది.

# బదిలీలు, ప్రమోషన్లు చేపట్టడంపై
# ఉపాధ్యాయుల హర్షాతిరేకాలు

ఆదిలాబాద్, : ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు ప్రభుత్వం సకల సౌకర్యాలు కల్పిస్తున్నది. ఉచితంగా పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్స్, సన్నబియ్యంతో కూడిన మధ్యాహ్న భోజనం అందిస్తున్నది. మౌలిక వసతుల కల్పనలో భాగంగా 'మన ఊరు- మన బడి' కార్యక్రమం ద్వారా పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్య ఇస్తున్నది. పలు పాఠశాలల్లో ఇంగ్లిష్ మీడియం అమలు చేస్తున్నది. వీటితోపాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేసి ఒక్కో విద్యార్థికి రూ.1.20 లక్షలు వెచ్చిస్తున్నది. ఈ పాఠశాలల్లో పౌష్టికాహారం, ఇంగ్లిష్ బోధన, క్రీడలు, ఇతర అంశాల్లో రాణించేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నది. ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధిస్తున్నారు. ఫలితంగా ప్రభుత్వ పాఠశాలల్లో చేరే విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరుగుతున్నది. ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల కారణంగా విద్యా ప్రమాణాలు మెరుగుపడ్డాయి. సర్కారు స్కూళ్లలో పనిచేసే ఉపాధ్యాయుల సంక్షేమ కోసం కూడా పకడ్బందీ ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నది. ప్రభుత్వం ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను చేపట్టేందుకు సన్నాహాలు ఆరంభించింది. జాబితాల తయారీలో జిల్లా, మండల స్థాయి అధికారులు నిమగ్నమయ్యారు. విద్యాశాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఉపాధ్యాయ ఖాళీలు, పదోన్నతుల కోసం అర్హులైన టీచర్ల జాబితాను మండల స్థాయిలో ఎంఈవోలు సిద్ధం చేసి జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి పంపించారు. ఒకే పాఠశాలలో ఎనిమిదేండ్లు పూర్తి చేసుకున్న ఉపాధ్యాయులు, ఐదేండ్లు



పూర్తి చేసుకున్న పీజీహెచ్‌ఎంలకు తప్పనిసరిగా బదిలీ ఉంటుంది. ఎంఈవోలు మండలాలవారీగా కనీస సర్వీసు పూర్తి చేసుకున్న వారి లిస్టు కూడా పంపించారు. కాగా.. ఉపాధ్యాయులకు 2018 తర్వాత బదిలీ లు జరుగలేదు. ప్రభుత్వం ప్రస్తుతం నిర్వహించే బదిలీల ప్రక్రియలో జీవో నం. 317 కింద జిల్లాకు వచ్చిన ఉపాధ్యాయులు మినహాయించి మిగితావారు దరఖాస్తు చేసుకోవచ్చు. పదోన్నతులు, బదిలీల ప్రక్రియ ఈ నెల 27 నుంచి ప్రారంభంకానుండగా మొదటి రోజు సీనియారిటీ జాబితాను ఆన్‌లైన్‌లో పెడతారు. 28 నుంచి మూడు రోజులపాటు దరఖాస్తులు స్వీకరిస్తారు. అనంతరం స్కూల్ అసిస్టెంట్(ఎస్ఏ)లకు, హెచ్‌ఎం లకు పదోన్నతులు కల్పిస్తారు.

# సమృద్ధిగా నీరు.. వరి నాట్ల జోరు

దస్తురాబాద్, : మండలంలో యాసంగి పంటల సాగు జోరుగా సాగుతున్నది. గత ఏడాది పుష్కలంగా వర్షాలు కురవడంతో భూగర్భజలాలు పెరిగాయి. చెరువులు, బోర్లు, వ్యవసాయ బావుల్లో నీరు సమృద్ధిగా ఉంది. దీనికి తోడుగా కడెం ప్రాజెక్ట్ నుంచి వారబందీ పద్ధతిలో సాగుకు నీటిని విడుదల చేశారు. దీంతో మండలంలో యాసంగి పనులు జోరుగా కొనసాగుతున్నాయి. కొన్ని గ్రామాల్లో సాగునీటి వనరుల కింద వరి సాగు చేయగా, మరి కొన్ని గ్రామాల్లో కడెం ప్రాజెక్ట్ నీరే ఆధారంగా వరినాట్లు వేస్తున్నారు. వానకాలం పంట పూర్తిగా చేతికి వచ్చింది. దీంతో ఆసల్యం చేయకుండా యాసంగి సీజన్ పనులకు రైతులు సిద్ధమయ్యారు.కొన్ని గ్రామాల్లో ఇప్పటికే వరి నాట్లు పూర్తయ్యాయి. మరికొన్ని గ్రామాల్లో కొనసాగుతున్నాయి. ఈ సారి దొడ్డు రకం వరి సాగుకే మొగ్గు చూపుతున్నారు. గత ఏడాది కంటే ఈసారి యాసంగి సాగు విస్తీర్ణం పెరిగే అవకాశాలు ఉన్నాయని వ్యవసాయశాఖ అధికారులు పేర్కొంటున్నారు. కాగా, రైతుబంధు డబ్బులు అందడంతో సాగుకు రంది లేకుండా పోయింది. కొన్ని గ్రామాల్లో పసుపు, మక్క, నువ్వులు, పల్లి, ఆవాలు, శనగ తదితర పంటలను కొంత మంది రైతులు సాగు చేస్తున్నారు. రైతు సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నది. రైతుల కోసం ప్రతిష్టాత్మకంగా రైతు బంధు, రైతు బీమా, ఉచితంగా 24 గంటల విద్యుత్ వంటి పథకాలకు శ్రీకారం చుట్టి అమలు చేస్తున్నది. ఎరువులు, మందులను సైతం అందుబాటులో ఉంచుతున్నది. గతేడాది



వానకాలంలో విస్తారంగా వర్షాలు కురిశాయి. దీంతో ఎక్కువగా చెరువులు, బోర్లు, వ్యవసాయ బావుల కింద, కడెం ప్రాజెక్ట్ కింద రైతులు వరి సాగు చే స్తున్నారు. దీంతో గత ఏడాది కంటే సాగు విస్తీర్ణం పెరిగే అవకాశాలున్నాయి. గతేడాది 6,500 ఎకరాల్లో వరి సాగైంది. ఈ ఏడాది దాదాపు 8 వేల ఎకరాల్లో రైతులు సాగు చేయనున్నారని అధికారులు పేర్కొంటున్నారు. మండలంలో ఆరుతడి పం టల సాగుసైతం ఎక్కువగానే ఉంది. 35 ఎకరాల్లో మక్క, 26 ఎకరాల్లో నువ్వులు, 9 ఎకరాల్లో ఆవాలు, ఏడెకరాల్లో శనగ, ఐదెకరాల్లో పల్లి పంటలు సాగు చేస్తున్నారు. కాగా, వ్యవసాయ శాఖ అధికారులు రైతులు సాగు చేస్తున్న పంటలను స్వయంగా పరిశీలిస్తున్నారు. వాటి వివరాలను ఆన్‌లైన్ చేస్తున్నారు.


# కన్నాలలో అక్రమ నిర్మాణాల కూల్చివేత



బెల్లంపల్లి : మండలంలోని కన్నాల గ్రామపంచాయతీ పరిధిలో గల అక్రమ నిర్మాణాలను రెవెన్యూ అధికారులు కూల్చివేశారు. అదనపు కలెక్టర్ మధుసూదన్‌నాయక్, బెల్లంపల్లి ఆర్డీవో శ్యామలాదేవి, తహసీల్దార్ కుమారస్వామి పర్యవేక్షణలో జేసీబీలతో పోలీసు బందోబస్తు మధ్య సిబ్బంది తొలగించారు. కన్నాల పరిధిలోని 139, 143, 119,120 సర్వే నంబర్‌లో ఉన్న భూమి పూర్తిగా ప్రభుత్వానికి చెందిందని ఆర్డీవో శ్యామలాదేవి తెలిపారు. కన్నాల క్రీడాప్రాంగణం సమీపంలో గల ప్రభుత్వ భూమిలో కొందరు కబ్జాదారులు నాటిన మామిడి మొక్కలను కూడా తొలగించినట్లు ఆమె తెలిపారు. డబుల్ బెడ్రూం పక్కన సర్వే నంబర్ 119,120 లో గల ప్రభుత్వ భూమిని ఓ నాయకుడు ఆక్రమించి ప్రహరీ నిర్మించాడని , మరికొంతమంది కూడా ఇండ్లు నిర్మించుకున్నారని కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో రెవెన్యూ అధికారులు చర్యలు చేపట్టారు. కన్నాల రహదారి ఓవర్‌బ్రిడ్జి పక్కన నిర్మాణాలను కూడా అడ్డుకున్నారు. ప్రభుత్వ భూములు కబ్జాచేస్తూ నకిలీ పత్రాలు సృష్టించి కోర్టుల నుంచి ఆర్డర్లు తెస్తున్న విషయంతమ దృష్టికి వచ్చిందని, వాటిని పరిశీలించి భూకబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు ఆపాలని లేకుంటే చట్టపరమైన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు.బెల్లంపల్లి రూరల్ సీఐ కే బాబూరావ్, తాళ్లగురిజాల, టూటౌన్ ఎస్ఐలు జీ రాజశేఖర్ ,ఆంజనేయులు , ఆర్ఐలు ఆదిలక్ష్మి, పరమేశ్వరి, సర్వేయర్ సుధాకర్, వీఆర్ఏలు ,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# తగ్గిన ఫ్లోరైడ్, కాఠిన్యం-పెరిగిన భూగర్భ జలాలు

కరీంనగర్ : ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ రైతాంగం బోర్లపై ఆధారపడి పంటలు వేసేది. దీం తో ఎండాకాలం రాకముందే భూగర్భ జలాలు అడు గంటేది. మంచినీటిలో ఫ్లోరైడ్ పరిమాణం అధికంగా ఉండేది. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నీటి వనరుల వినియోగానికి ప్రాధాన్యతనిచ్చింది. మిషన్ కాకతీయ కింద చెరువులు, కుంటలను పునరుద్ధరించింది. అంతేగాకుండా బృహత్తరమైన కాళేశ్వరంతో పాటు మిడ్‌మానేర్, అనంతసాగర్ లాంటి అనేక మధ్యతరహా ప్రాజెక్టులను నిర్మించింది. అలా గే ఇంటింటికీ సురక్షితమైన నీరందించేందుకు మిషన్ భగీరథ కింద ట్యాంకు లు నిర్మించింది. పల్లెలు, పట్టణాల్లో నూ తన పైప్‌లైన్లు ఏర్పాటు చేసింది. దీంతో ఇంటింటింటికీ సురక్షితమైన తాగునీరు అందిస్తున్నది. అలాగే ఏటా ఆశించిన వర్షాలు పడుతుండడంతో కరీంనగర్ జిల్లాలో నీటి లభ్యత అనూహ్యంగా పెరిగింది. పాతాళగంగా ఉబికి వచ్చింది. రిజర్వాయర్లు, కాలువల్లో నీరు పుష్కలంగా పారుతుండడంతో బోర్లపై ఆధారపడడం తగ్గింది. ప్రస్తుతం 10 నుంచి 15 ఫీట్ల లోతులోనే స్వచ్ఛమైన నీరు లభిస్తున్నది. నీటిలో సాంద్రత, లవణా ల శాతం ఎప్పటికప్పుడు పరిశీలించేందుకు జిల్లా కేంద్రంలో ఇటీవల ప్రత్యేకంగా ల్యాబ్ ఏర్పాటు చేశారు. ఉత్తర తెలంగాణలోని 14 జిల్లాల నుంచి సేకరించిన నీటి నమూనాలపై పరిశోధనలు చేసి, నివేదికలు రాష్ట్ర ప్రభుత్వానికి అం దజేస్తున్నట్లు చెబుతున్నారు. బావుల్లో నీటిని ప్రత్యక్షంగా 13, పరోక్షంగా 5 పా రామీటర్ల వరకు గుర్తిస్తున్నట్లు చెబుతున్నారు.



భూగర్భంలో నీటి లభ్యత పెరగడం, తగ్గడంతో ఇలాంటి ఫలితాలు వస్తాయని పేర్కొంటున్నారు. జిల్లాలో మె ట్ట ప్రాంతమైన వెన్కెపల్లి సైదాపూర్‌లో మాత్రమే నిర్దేశిత ప్రమాణాలకంటే 1.5 శాతం లోతులో భూగర్భ జలాలు ఉ న్నాయని తెలిసిందన్నారు. నీటి నాణ్యత పరీక్షల కోసం ఏటా వర్షాకాలానికి ముందు మే నెల, సార్లు నమూనాలు సేకరిస్తాం. జిల్లా వ్యాప్తంగా సుమారు 400 శాంపిల్స్ సేకరించి పరిశీలించాం. ప్రాంతాలైన వెన్కెపల్లి-సైదాపూర్, గంగాధర, రామడుగు, చిగురుమామిడి మండలాల్లో మాత్రమే 1.5 ఎంజీ/లీటర్ కన్నా కొద్దిగా పెరిగింది. మిగిలిన చోట్ల ఉదజని సూచిక, విద్యుత్ వాహకత, నీటిలో కరిగి ఉన్న ఘనపదార్థాలు, కార్బొనేట్ అల్కనిటి, బైకార్బొనేట్ అల్కనిటి, క్లోరైడ్, ఫ్లోరైడ్, సల్ఫేట్, సోడియం, పొటాషియం, నైట్రేట్, కాల్షియం, మెగ్నీషియంతో పాటు నీటి కాఠిన్యత కూడా నిర్దేశించిన మేరకే ఉన్నాయి.

# కొత్త ప్రాజెక్టులు పట్టాలెక్కేనా!



కరీంనగర్:పాత ప్రతిపాదనలకు మోక్షం లభించట్లేదు.. కీలకమైన ప్రాజెక్టుల పనులు పట్టాలెక్కడం లేదు.. అయినా ఈ బడ్జెట్‌లోనైనా వరాల మాట వినిపించేనా? కాసుల మూట దరిచేరేనా? అన్న ఆశ ఉంది.. కొద్ది రోజుల్లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టే పెద్ద పద్దులో ఉమ్మడి జిల్లా రైల్వే వాటా ఏ మేరకు ఉంటుందనే సంశయం అందరిలో నెలకొంది. దాదాపు రెండు దశాబ్దాలకుపైగా ఎదురు చూస్తున్న మనోహరాబాద్ - కొత్తపల్లి రైలు మార్గంలో కొత్తపల్లి దాకా రైలు కూత ఇంకా వినిపించడం లేదు. ఈ ప్రాజెక్ట్ కోసం వరుస బడ్జెట్‌లలో ఎంతో కొంత నిధుల్ని వెచ్చిస్తున్నా.. అవి సరిహద్దు సిద్దిపేట జిల్లాలోని ప్రగతి పనుల వరకే పరిమితమవుతున్నాయి. 2016-17లో రూ.350 కోట్లు కేటాయించినా.. అందులో పావు వంతు నిధులు విడుదలవలేదు. తరవాత కూడా వరుసగా నిధులు వచ్చినా.. గజ్వేల్ వరకు మాత్రం రైలు కూత వినపడే పురోగతి కనిపించింది. 2022-23లో రూ.160 కోట్లు కేటాయించినా.. అందులో సగం నిధులు రాలేదు. ఈ సారి బడ్జెట్‌లో అందే నిధుల ఆధారంగానే సిరిసిల్ల జిల్లాలో సర్వే సహా పట్టాల ఏర్పాటుకు అవసరమైన కట్ట నిర్మాణం పనులు జరిగే వీలుంది. కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల జిల్లాలోని రైలు మార్గంలో గత బడ్జెట్ నిధులతో పనులు జరిగాయి. ముఖ్యంగా గంగాధర, పూడూర్‌ల చెంతన రోడ్డుపై ఉన్న లెవల్ క్రాసింగ్ వద్ద గతంలో ఉన్న సమస్యను తొలగించడానికి రైల్వేశాఖ నిధులతో మరమ్మతులు జరిగాయి. జమ్మికుంట మార్గంలో మూడో లైను పనుల్లో మెరుగైన పనితీరు కనిపించింది. ఇక ఆర్వోబీల నిర్మాణాలు జరుగుతున్న ఉప్పల్, బిజిగిరి షరీఫ్‌ల పరిధిలో కొంత కదలికతో పనులయ్యాయి. నీరుకుళ్ల, బసంత్‌నగర్, కుందనపల్లి, కునారం, గౌరెడ్డిపేటల వద్ద రోడ్డు ఓవర్ బ్రిడ్జిల పనుల ప్రారంభానికి మోక్షం లభించలేదు. కరీంనగర్- తీగలగుట్టపల్లి మార్గంలోని కీలకమైన ఆర్వోబీ కోసం గత బడ్జెట్‌లో రూ.100 కోట్లు కేటాయించి నిధులు మంజూరవగా.. రాష్ట్ర ప్రభుత్వ వాటాగా స్థల సేకరణ సహా ఇతర అభివృద్ధి పనుల నిధులు అందలేదు. దీంతో ఎక్కడి పనులక్కడే అన్నట్లుగా పరిస్థితి ఉంది. ఇటీవల కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ ప్రత్యేక చొరవతో ఇక్కడి వంతెన నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం రూ.154 కోట్లను మంజూరు చేసింది. దీంతో త్వరలోనే టెండర్ నిర్వహించి పనులు ప్రారంభించే అవకాశం ఉంది. ఎరుగుతున్న అవసరాల దృష్ట్యా రైలు రవాణా సౌకర్యం ఇంకా ఉమ్మడి జిల్లాలో విస్తరించాల్సిన అవసరముంది. ప్రస్తుతం కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి జిల్లాలో కలిపి కేవలం 146 కి.మీ.ల మేర మాత్రమే రైలు మార్గముంది. కొత్తగా కరీంనగర్ - హుజూరాబాద్- కాజీపేట మార్గాన్ని ఏర్పాటు చేయమని కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ ఇటీవల కేంద్రానికి విన్నవించారు. గతంలోనూ మాజీ ఎంపీ వినోద్‌కుమార్ ఈ మార్గం గురించి ప్రయత్నించారు. జాతీయ రహదారికి సమాంతరంగా నిర్మించాలని భావిస్తున్న ఈ మార్గానికి మోక్షం లభిస్తే ఈ బడ్జెట్‌లో సర్వేకు నిధులు వచ్చే వీలుంది. ఈ మార్గం ఏర్పాటైతే కరీంనగర్- వరంగల్ మధ్య ప్రయాణం మరింత సులభతరమవనుంది. ఇక సింగరేణి కార్మికులు ఎప్పటి నుంచో నిరీక్షిస్తున్న రామగుండం నుంచి మణుగూరు వరకు 199 కిలోమీటర్ల మేర కొత్త మార్గానికి పచ్చ జెండా ఊపాలని కోరుకుంటున్నారు.


# అంగన్‌వాడీలు, ఆసుపత్రులకూ సురక్షిత నీరు..



ఖమ్మం : మిషన్ భగీరథ ద్వారా ప్రజలందరికీ నల్లాల ద్వారా సురక్షిత నీటిని అందిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం.. ఇక నుంచి తెలంగాణలోని పాఠశాలలు, అంగన్‌వాడీలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకూ ఇదే నీటిని సరఫరా చేయనుంది. ఇప్పటికే ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్‌తోపాటు ఖమ్మం జిల్లాలోని 584 పంచాయతీలు, వైరా, మధిర, సత్తుపల్లి మున్సిపాలిటీల్లోని ప్రతి ఇంటికీ నల్లాల ద్వారా స్వచ్ఛమైన నీటిని సరఫరా చేస్తోంది. వీటితోపాటు జిల్లాలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలకు కూడా ఉచితంగా మంచినీటిని అందిస్తోంది. అదే విధంగా పంచాయతీ కార్యాలయాలు, చర్చీలు, మసీదులు, దేవాలయాలకు కూడా ఉచితంగా నల్లా కనెక్షన్లు ఇస్తోంది. ఈ ప్రక్రియ జిల్లాలో కొనసాగుతోంది. నల్లా ద్వారా ఇంటింటికీ మంచినీరు అందిస్తున్న ప్రభుత్వం.. అన్ని ప్రభుత్వ విభాగాలకూ మిషన్ భగీరథ ద్వారా నీటిని అందించాలని నిర్ణయించింది. ఇందుకోసం కనెక్షన్లు కూడా ఇస్తోంది. ఖమ్మం జిల్లాలోని 1,837 అంగన్‌వాడీ కేంద్రాలకు శుద్ధిచేసిన తాగునీటిని అందిస్తున్నారు. వీటిలో ప్రభుత్వ భవనంలో ఉన్న ప్రతి అంగన్‌వాడీ కేంద్రానికీ మంచినీటిని అందించేందుకు నల్లా కనెక్షన్ ఇస్తున్నారు. ఇప్పటి వరకు 1,400 అంగన్‌వాడీలకు కనెక్షన్ ఇచ్చారు. జిల్లాలోని అన్ని ఆలయాలు, చర్చీలు, మసీదులకు కూడా మిషన్ భగీరథ మంచినీరే అందుతోంది. జిల్లాలో ప్రభుత్వ గుర్తింపులో లేని, ఉన్న దేవాలయాలు సుమారు 386 ఉన్నాయి. వీటన్నింటికీ మిషన్ భగీరథ నల్లా కనెక్షన్లు ఇచ్చారు. వీటితోపాటు సుమారు 2 వేల వరకు చర్చీలు ఉన్నాయి. వీటిలో కూడా అత్యధిక చర్చీలకు భగీరథ నల్లా కలెక్షన్లు ఇచ్చారు. వీటితోపాటు జిల్లాలో ఉన్న 287 మసీదులకు కూడా నల్లాలను బిగించారు. ఇవే కాకుండా ఇతర ఆలయాలకు కూడా అధికారులు నల్లా కనెక్షన్లు ఇచ్చారు. విద్యార్థులు కలుషిత, ఫ్లోరైడ్ నీరు తాగి వ్యాధుల భారిన పడకుండా ఉండేందుకు మిషన్ భగీరథ నీటిని ప్రతి పాఠశాలకూ అందిస్తున్నారు. ఖమ్మం జిల్లాలో 1,004 ప్రాథమిక పాఠశాలలు, 211 ఉన్నత పాఠశాలలు, 56 గురుకులాలు, ఒక కేంద్రీయ విద్యాలయం,
మోడల్ స్కూళ్లు, నవోదయ స్కూల్, 14 కేజీబీవీ పాఠశాలలు, 19 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, 5 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు, ఒక పీజీ కళాశాల ఉన్నాయి. మొత్తం 1,311 ప్రభుత్వ విద్యాసంస్థలకు నల్లా కనెక్షన్ ఇచ్చారు. గతంలో పాఠశాలల విద్యార్థులకు మంచినీరు అందాలంటే ఎన్నో వ్యయ ప్రయాసలు పడాల్సి వచ్చేది. ఇప్పుడు నేరుగా పాఠశాలలకే నల్లా కనెక్షన్‌తో సురక్షిత నీటిని సరఫరా చేస్తుండడంతో విద్యార్థులకు తాగునీటి సమస్య తొలగిపోయినట్లయింది. జిల్లాలోని 584 గ్రామ పంచాయతీలుండగా అన్ని పంచాయతీ కార్యాలయాలకూ మిషన్ భగీరథ నల్లా కనెక్షన్ ఇచ్చారు. కొన్ని గ్రామాల్లో ఉన్న కమ్యూనిటీ హాళ్లు, గ్రంథాలయాలకు కూడా నల్లా కనెక్షన్లు బిగించారు. వీటితోపాటు జిల్లాలోని 26 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, నాలుగు అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, మూడు కమ్యూనిటీ హెల్త్ సెంటర్లతోపాటు ఖమ్మం ప్రభుత్వ ప్రధాన వైద్యశాల, సత్తుపల్లి, నేలకొండపల్లి ప్రభుత్వ ఆసుపత్రులకూ మిషన్ భగీరథ నల్లా కనెక్షన్లు ఉన్నాయి.

# పంచాయతీల అభివృద్ధికే సీఎం కేసీఆర్ ప్రత్యేక నిధులు

కల్లూరు, : పంచాయతీల అభివృద్ధికే సీఎం కేసీఆర్ ప్రత్యేక నిధులు కేటాయించారని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. ఖమ్మంలో జరిగిన బీఆర్ఎస్ సభలో సీఎం కేసీఆర్ క ల్లూరు మేజర్ పంచాయతీకి రూ.10 కోట్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించడం పట్ల కల్లూరు సర్పంచ్ లక్కినేని నీరజ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య చిత్రపటాలకు పూలు, పాలతో అభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య మాట్లాడుతూ.. కల్లూరు అభివృద్ధికి పాటుపడుతున్న సర్పంచ్ నీరజ, పంచాయతీ పాలకవర్గాన్ని అభినందించారు. బీఆర్ఎస్ సభను విజయవంతం చేసినందుకు నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కల్లూరు మండలానికి నెలలోనే రూ.65 కోట్లు నిధులు మంజూరు చేయించి అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. కల్లూరు మండలంలో 30 జీపీలకు రూ.10 లక్షలతో రూ.3 కోట్లను వెచ్చించి ప్రతి పంచాయతీని అభివృద్ధి పథంలో నిలుపుతున్నామన్నారు. రూ.4.25 కోట్లతో గ్రామాల్లో లింకురోడ్లను సీసీ రోడ్లను నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. కల్లూరు అంబేద్కర్‌నగర్‌తోపాటు ఇతర గ్రామాల్లో కమ్యూనిటీ హాళ్లను



రూ.5 కోట్లతో త్వరలో నిర్మించనున్నట్లు తెలిపారు. కల్లూరు మండలంలో ఏడు పల్లె దవాఖానలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. సత్తుపల్లి నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే అభివృద్ధి పథంలో ఉంచానన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బీరవల్లి రఘు, జడ్పీటీసీ కట్టా అజయ్‌బాబు, జిల్లా, మండల రైతుబంధు సమితి సభ్యులు పసుమర్తి చందర్‌రావు, లక్కినేని రఘు, కాటంనేని వెంకటేశ్వరరావు, ఇస్మాయిల్, సయ్యద్ అలీ, తురాబలీ యాకోబు, ఆర్యవైశ్య సంఘం నాయకులు చారుగుళ్ల అచ్యుతరావు, రాంబాబు, ఎస్‌కె కమ్లీతో పాటు వార్డుసభ్యులు, మండల నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాభిప్రాయ సేకరణ అవసరం లేదా!



విశాఖ బ్యూరో : విశాఖ ఫిషింగ్ హార్బర్‌లో రూ.150 కోట్లతో ఫ్లోటింగ్ జెట్టీ నిర్మాణానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సన్నాహాలు చేస్తున్నాయి. ఆధునీకరణ పనుల పేరుతో వేలాడే జెట్టీలను నిర్మించి ప్రమాదాలుగనక చోటుచేసుకుంటే ఆ వంకతో అక్కడ నుంచి శాశ్వతంగా మత్స్యకారులను తరలించే ఆలోచన దీని వెనుక ఉన్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఫింగర్ జెట్టీలు నిర్మించాలని మత్స్యకారులు కోరుతుండగా ఫ్లోటింగ్ జెట్టీల నిర్మాణానికి డిపిఆర్ సిద్ధమైంది. దీనిపై మత్స్యకారుల అభిప్రాయాలు తీసుకోకుండానే కేంద్ర, రాష్ర ప్రభుత్వాలు ముందుకు వెళ్లాలని చూస్తున్నాయి. దీనివల్ల తమకు ఉపయోగం ఉండదని మత్స్యకారులు చెప్తున్నారు. విశాఖ ఫిషింగ్ హార్బర్‌లో 11జెట్టీలు ఉన్నాయి. ఇవి మత్స్యకారులకు ఎంతోగానే ఉపయోగపడుతున్నాయి. పెరిగిన అవసరాల దృష్ట్యా ఇవి చాలడం లేదు. దీంతో, కొత్త జెట్టీల నిర్మాణం తెరపైకి వచ్చింది. అప్పట్లో రూ.40 కోట్లతో డిపిఆర్ తయారైంది.గత టిడిపి ప్రభుత్వం రూ.23 కోట్లకు పాలనా ఆమోదం తెలిపింది. ఇందులో కేంద్రం ఇవ్వాల్సిన 50 శాతం నిధులు ఇవ్వకపోవడం, రాష్ట్ర ప్రభుత్వం కూడా ఒత్తిడి చేయకపోవడంతో ఆచరణ రూపం దాల్చలేదు. కేంద్రంలో అధికారంలోన్న బిజెపి ప్రభుత్వం జెట్టీల విషయంలో తన విధానాన్ని మార్చుకుంది. ఫ్లోటింగ్ జెట్టీల నిర్మాణంపై వైపు మొగ్గు చూపుతోంది. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ఏర్పడ్డాక 2019లో వీటిపై మళ్లీ చర్చ మొదలైంది. అప్పటి కేంద్ర షిప్పింగ్ శాఖ మంత్రి గిరిధర్ సింగ్ విశాఖ హార్బర్‌కు విచ్చేసి రూ.100 కోట్లతో ప్రణాళికలు తయారు చేసి వెళ్లిపోయారు. కానీ, ఒక్క రూపాయి విడుదల కాలేదు. ఈలోగా 2022లో ఈ డిపిఆర్ రూ.150 కోట్లకు ఎగబాకింది. విశాఖ ఫిషింగ్ హార్బర్ పక్కనే ప్రయివేట్ విసిటిపిఎల్ విస్తరణ బెర్తు ఏర్పాటు కావడంతో ప్రయివేట్ వ్యాపారుల లాభార్జనే ధ్యేయంగా ఫింగర్ జెట్టీకి కాకుండా ఫ్లోటింగ్ జెట్టీ దిశగా పాలకులు అడుగులు వేస్తున్నారు. 20 ఏళ్లుగా ఒక్క వెసెల్‌ను కూడా తీయడానికి కృషి చేయలేదు. విశాఖ ఫిషింగ్ హార్బర్‌లో 700 వరకూ మెకనైజ్డ్ (ఆధునిక బోట్లు), మరో మూడు వేల వరకూ చిన్నచిన్న బోట్లూ ఉన్నాయి. మొత్తంగా 15 వేల మంది మత్స్యకా రులు ఈ హార్బర్‌పై ఆధారపడి జీవిస్తున్నారు. డ్రైయింగ్ ప్లాట్‌ఫారాలు, కోల్డ్ స్టోరేజీ, శానిటేషన్ అభివృద్ధి జరగాలని కోరుకుంటున్నారు. 200 బోట్ల కోసం మాత్రమే గతంలో 11 జెట్టీలను నిర్మించారు. ఓ వైపు బోట్లు సంఖ్య పెరుగుతున్నా జెట్టీల సంఖ్య పెరగలేదు. మరోవైపు ఉన్న జెట్టీల్లో కొన్నింటిపై కోస్ట్‌గార్డ్‌ల పెత్తనం ఉండడంతో మత్స్యకారులకు అవస్థలు తప్పడం లేదు. ఈ నేపథ్యంలో బోట్ల నిలుపుదలకు ఫిషింగ్ హార్బర్‌లో స్థలాభావం పెద్ద సమస్యగా మారింది. మత్స్యసంపదను సముద్రం నుంచి వేగంగా తెచ్చుకుని అమ్ముకోవడం, రవాణాకు అనువుగా ఉండేలా ఆధునీకరణ జరగాలని, కొత్తగా ఫింగర్ జట్టీలు నిర్మించాలని మత్స్యకారులు ఎప్పటి నుంచో కోరుకుంటున్నారు. ఫ్లోటింగ్ జెట్టీలతో సమస్యలు తలెత్తనున్నాయని, దీనిపైకి 30 మంది మత్స్యకారులు వెళితే జెట్టీ మునిగిపోవడం ఖాయమని మత్స్యకార సంఘం నాయకులు చంద్రశేఖర్ 'ప్రజాశక్తి'కి తెలిపారు. ఫింగర్ జట్టీపైకి వందమంది వెళ్లినా ఏమీకాదని పేర్కొన్నారు. బోట్ల యజమానులతో సమావేశం నిర్వహించి ఫ్లోటింగ్ హార్బర్ జెట్టీపై అభిప్రాయం తీసుకోలేదని ఆయన అంటున్నారు.

# సిరులు కురిపిస్తున్న కెపి ఉల్లి



చాపాడు ఉల్లి పేరు వినగానే మార్కెట్లో ఎవరి నోట విన్నా ఘాటు వినిపిస్తుంది. కెపి (కృష్ణా పురం) ఉల్లి ధరలు మరింత ఘాటుగా ఉండటంతో సాగు చేసిన రైతులకు ఈ ఏడాది సిరు లు కురిపిస్తున్నాయి. రెండేళ్ల కంటే అధిక ధరలు పలుకుతున్నాయి. ఈ ఏడాది కెపి ఉల్లికి మార్కెట్ లో మంచి డిమాండ్ ఏర్పడింది. గతంలో పండించిన పంటను అమ్మకం చేసేందుకు నానా అవస్థలు పడాల్సి వచ్చేది. ఈ ఏడాది పంట పోలాలోకి వ్యాపారులు వరుస కడుతున్నారు. నూర్పిడి చేసిన వెంటనే కొనుగోలు చేసి తరలిస్తున్నారు.కెపి ఉల్లి సాగు చేసిన రైతులకు ఈ ఏడాది రూ.పది సంపాదించుకునే అవకాశం ఏర్పడింది. కొన్నేళ్లుగా పండించిన పంటను అమ్ముకునేందుకు మాత్రం నానా కష్టాలు పడాల్సి వచ్చేది. సాగుకు రూ.50 వేల నుంచి రూ.60 వేల వరకు సాగు ఖర్చులు అయ్యాయని రైతులు పేర్కొంటున్నారు .విత్తనాలు కిలో రూ.వెయ్యి నుంచి రూ.1500 వరకు వెచ్చించి కొనుగోలు చేసి ఎకరాకు 23 కిలోల వంతున వినియోగించారు. ప్రస్తుతం నూర్పిడి చేసేందుకు రూ.10 వేలు ఖర్చు అవుతుందని రైతులు పేర్కొంటున్నారు. గత నెలలో వర్షాలు పడటంతో ఉల్లిగడ్డలు కుళ్లి ఇబ్బందికరంగా మారి దిగుబడి మాత్రం తగ్గిందని రైతులు పేర్కొంటున్నారు. క్వింటా రూ.9500 నుంచి రూ.10 వేలు పలుకుతుండటంతో దళారులు కొనుగోలుకు ముందుకు వస్తున్నారు. రాయలసీమకు విదేశీ మారక ద్రవ్యం తీసుకువచ్చే అతి పెద్ద పంట కెపి ఉల్లి. అలాంటి విదేశీ ఎగుమతులను కేంద్ర ప్రభుత్వం గతంలో నిషేధించడంతో అమ్మకానికి రైతులు నానా అవస్థలు పడేవారు. ఈ ఏడాది రైతులకు సమష్య తోలగిపోయినది. స్థానికంగా అమ్మకం చేయాలంటే ధళారులు నిర్ణయించినదే ధర. మైదుకూరు కేంద్రంగా జిల్లాలోని దువ్వూరు, బి.మఠం మండలాలతో పాటు కర్నూలు జిల్లాలో సాగయ్యే ఉల్లికి పలు రోగాలను నయం చేసే గుణం కలిగి ఆరోగ్యప్రదాయినిగా పేరుగాంచినది. రాయలసీమలోని కడప, కర్నూలు జిల్లాలో సాగైన ఉల్లిపాయలకు ఈశాన్య ఆసియా దేశాలైన సింగపూర్, మలేషియా, దుబారు, హాంకాంగ్, శ్రీలంక దేశాలలో మంచి డిమాండ్ ఉంది. గత ఏడాది కేంద్ర ప్రభుత్వం ఎగుమతులపై గతంలో నిషేధం విధించింది. ప్రస్తుతం నిషేధం ఎత్తివేయడంతో ధరలు బాగా ఉన్నాయి. మనదేశంలో వినియోగించే ఉల్లిపాయలకు, ఎగుమతుల అవసరాలకు పండించే ఉల్లిపాయలకు వ్యత్యాసం ఉంది. అందుకే ప్రభుత్వం ఈ అంశాన్ని పరిశీలించి కెపి ఉల్లి ఎగుమతులపై నిషేధం తోలగించినది. జిల్లాలో మైదుకూరు, దువ్వూరు ఇతర ప్రాంతాలలో ఈ ఏడాది 4వేల ఎకరాలలో ఉల్లి పంట సాగైంది. దాదాపుగా 15 వేల టన్నుల వరకు దిగుబడి వస్తుంది. రైతులు ఉల్లి పంటను ఖరీఫ్, రబీ రెండు సీజన్లలో సాగు చేయడం ఆనవాయితీ. ప్రారంభంలో క్వింటా కెపి ఉల్లి ధర రూ.8 వేలతో ప్రారంభమై ప్రస్తుతం రూ.10 వేల వరకు పెరిగాయి. సాగుకు రూ.50 వేల నుంచి రూ.60 వేల వరకు ఖర్చు అవుతున్నాయని రైతులు పేర్కొంటున్నారు.

# అక్రమంగా కర్నాటకకు కంకర తరలింపు



బొమ్మనహాల్ :అనుమతులు లేకుండా కర్ణాటక రాష్ట్రానికి కంకర తరలుతోంది. బొమ్మనహాల్ మండలంలోని నేమకల్ గ్రామంలోని కంకర మిషన్ల నుండి రోజూ వచ్చే కంకర బోట్, రాజి పౌడర్‌ను యాజమాన్యం కర్ణాటకకు తరలిస్తూ సొమ్ముచేసుకుంటున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మైన్స్, జియాలజీ శాఖల నుండి అనుమతిపొందిన వారే టన్నుల ప్రకారం కంకర బోట్, రాజి పౌడర్ కర్ణాటకలో అమ్మాల్సి ఉంటుంది. కాసులకు కక్కుర్తిపడి అక్రమంగా కంకర కర్ణాటకకు తరలుతున్నా మైన్స్ అండ్ జియాలజీ అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అధికారులు ప్రయివేటు కంకర మిషన్ల యాజమన్యాంతో కుమ్మక్కై తూతూ మంత్రంగా ట్రిప్ సీట్లు మంజూరుచేసి జేబులు నింపుకుంటున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. దీంతో ప్రభుత్వ ఆదాయానికి బారీగా గండిపడుతోందని స్థానికులు పేర్కొంటున్నారు. కంకర మిషన్ యజమానులు సైతం బళ్లారిలో నివాసం ఉంటున్నందున వారి వ్యాపారం మూడు పువ్వులు.. ఆరు కాయలు అన్న చందంగా సాగుతోంది. అధికారులు కంకర తోలేందుకు స్థానికంగా ఉన్న టిప్పర్లు, ట్రాక్టర్ల యజమానులకు అనుమతులు ఇవ్వకుండా కర్నాటకలోని బళ్లారిలో ఉండే వ్యాపారులకు టిప్ సీట్లు అందజేస్తున్నట్లు సమాచారం. బొమ్మనహాల్ మండలంలో కంకర ఫ్యాక్టరీలు బోలెడు ఉన్నా స్థానికంగా భవన నిర్మాణాలకు కంకర అందుబాటులో ఉండడంలేదు. ప్రతిరోజు సుమారు 20 టిప్పర్ల పైబడి కంకర కర్ణాటక రాష్ట్రానికి వెళ్తున్నట్లు నెమకల్లు గ్రామస్తులు చెబుతున్నారు. ఆంధ్రాలో కంకర మిషన్లు ఉన్నా లాభాలు మాత్రం కర్ణాటక వారికే దక్కుతున్నాయని వాపోతున్నారు. పునాదులకు అవసరమైన బోట్ రాస్ తమకు దొరకడం లేదు.. కర్ణాటకలోని వారికి మాత్రం కేవలం గంట సమయంలోనే అందిస్తున్నారని స్థానికులు పేర్కొంటున్నారు. రెవెన్యూ, మైన్స్ అండ్ జియాలజీ అధికారులు మామూళ్ల మత్తులో జోగుతూ అనుమతులు లేని కార్ణాటక టిప్పర్లు ఆంధ్రాలో ప్రవేశించి కంకర లోడు చేసుకుంటున్నా పట్టించుకోవడం లేదని స్థానికులు చెబుతున్నారు. క్వారీల్లో 20 అడుగుల లోతు మాత్రమే బ్లాస్టింగ్ చేయాలి. సుమారు 50 అడుగులకు పైబడి బ్లాస్టింగ్ చేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానిక రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ, మైన్స్ అండ్ జియాలజీ అధికారులు అక్రమ కంకర రవాణాను అరికట్టి ప్రభుత్వ ఆదాయానికి గండిపడకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.


# అభ్యంతరాలుంటే తెలపండి : కలెక్టర్



చిత్తూరు:ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు స్పెషల్ సమ్మరీ విడుదల చేయడం జరిగిందని, అదేవిధంగా ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి గ్రాడ్యుయేట్లు, టీచర్ల ఓటర్ల జాబితాలను విడుదల చేయడం జరిగిందని అభ్యంతరాలు ఉంటే తెలియజేయవచ్చునని, ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఆధార్ లింకేజీ మార్చి 31వరకు కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ ఎం.హరి నారాయణ అన్నారు. జిల్లా కలెక్టర్ కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్రోల్మెంట్ అధికారిగా వ్యవహరిస్తున్న డిఆర్ఓ ఎన్.రాజశేఖర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎస్ఎస్ఆర్ 2023 మేరకు ఓటర్ల జాబితాను విడుదల చేయడం జరిగిందన్నారు. జిల్లాలో మొత్తం ఓటర్లు 15లక్షల 43వేల 730 మంది ఉన్నారని, ఇందులో పురుషులు 7,65, 833 కాగా, మహిళలు 7,77,784 మంది ట్రాన్స్ జెండర్‌లు 113 మంది ఉన్నారని తెలిపారు. ప్రతి 1000 మంది పురుషులకు 1016 మంది మహిళలు ఉన్నారని తెలిపారు. అదేవిధంగా మహిళలు ఎక్కువగా నగిరిలో ఉన్నారని తక్కువగా కుప్పం నియోజకవర్గంలో ఉన్నారని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఫైనల్ జాబితా విడుదల చేయడం జరిగిందని, చిత్తూరు జిల్లాలో 54,237 మంది గ్రాడ్యుయేట్లు ఓటు నమోదు చేసుకోగా, టీచర్ల స్థానానికి సంబంధించి 3,545 మంది నమోదు చేసుకున్నారని తెలిపారు. మొత్తం ఎమ్మెల్సీ స్థానానికి గాను ప్రస్తుత ఆరు జిల్లాల పరిధిలో 383061 మంది, టీచర్ల స్థానానికి 26, 888 మంది ఓటర్లుగా నమోదు అయి ఉన్నారని ఇందులో ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఇవ్వవచ్చునని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ స్టేషన్లో వారీగా ఇప్పటికే జాబితాలు ఇవ్వడం జరిగిందని ప్రతి 14మంది ఓటర్లకు ఒక పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని ఇటీవల మార్పులు చేర్పుల్లో కొంత సంఖ్య పెరగడంతో ఈ ప్రతిపాదనలను తిరిగి పంపడం చేశామని తెలిపారు. ఆధార్ అప్డేషన్‌కు సంబంధించి మార్చి31 వరకు సమయం ఉందని ఈ కార్యక్రమం వేగవంతంగా చేయాలని ఇప్పటికే ఆదేశాలు జారీ చేయడం జరిగిందని ఆ విధంగా అందరూ కషి చేస్తున్నారని జిల్లా కలెక్టర్ వివరించారు. ఏవైనా అభ్యంతరాలు ఉంటే నామినేషన్ల రోజు వరకు స్వీకరించడం జరుగుతుందని, టీచర్ల ఓటు నమోదు కార్యక్రమంలో ఏవైనా అభ్యంతరాలు ఉంటే తెలపవచ్చునని ఈ కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్, ప్రతి ఆర్డీవో కమిటీ మెంబర్లుగా ఉంటారన్నారు. జడ్పీ సీఈవో ప్రభాకర్‌రెడ్డి, ఎస్‌డిసి పర్వీన్, ఆర్డీవోలు శివయ్య, సజన ఇతర తహశీల్దార్లతో పాటు రాజకీయ పార్టీల నుంచి సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగారాజు, బహుజన సమాజ్ పార్టీ నుంచి నాగరాజు, బిజెపి నుంచి రామభద్ర, సిపిఐ నుంచి నాగరాజు, కాంగ్రెస్ పార్టీ నుంచి పరదేశి, టిడిపి నుంచి సురేంద్ర కుమార్, వైఎస్సార్ కాంగ్రెస్ నుంచి మురుగేష్ లు పాల్గొన్నారు.

# రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

## అఖిల భారత కిసాన్ సంస్థ జాతీయ అధ్యక్షుడు రావుల వెంకయ్య డిమాండ్



ఒంగోలు : ప్రధాని నరేంద్ర మోడీ రైతు సంఘాల నేతలకు రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అఖిల భారత కిసాన్ సంస్థ జాతీయ అధ్యక్షుడు రావుల వెంకయ్య డిమాండ్ చేశారు. ఈనెల 26న ఒంగోలులో నిర్వహిస్తున్న ట్రాక్టర్ల నిరసన ర్యాలీని జయప్రదం చేయాలని ఆయన కోరారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లా రైతు సంఘాల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సంయుక్త కిసాన్ మోర్చా ప్రకాశం జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రావుల వెంకయ్య మాట్లాడుతూ ఉత్తర భారతదేశం హర్యానాలోని జుండ్ కేంద్రంగా ఈనెల 26న లక్ష ట్రాక్టర్లతో నిరసన ర్యాలీ రైతు సంఘాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు, అదే స్ఫూర్తితో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలలో రైతులు ట్రాక్టర్ ర్యాలీలను నిర్వహించి జయప్రదం చేయాలని కోరారు. మూడు వ్యవసాయ నల్ల చట్టాలకు వ్యతిరేకంగా ఢిల్లీ కేంద్రంగా 5,405 రైతు సంఘాలు ఆధ్వర్యంలో ఏడాది పాటు నడిచిన ఉద్యమం చారిత్రాత్మకమన్నారు. ఈ ఉద్యమాన్ని ప్రపంచం గుర్తించిందని, ఐక్యరాజ్యసమితి తమ మద్దతును ఇచ్చిందన్నారు. చివరకు సుప్రీంకోర్టు కూడా కొన్ని రోజులపాటు రైతాంగ ఉద్యమాన్ని ఆపివేయాలంటూ పదేపదే కోరిందన్నారు. చివరకు దేశ ప్రధాని నరేంద్ర మోడీ భారత జాతికి క్షమాపణలు చెబుతూ మూడు చట్టాలను రద్దు రద్దు చేశారన్నారు. సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు మాట్లాడుతూ రాతపూర్వకంగా ప్రధాని మోడీ రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయనందుకు నిరసనగా ఈనెల 26న ట్రాక్టర్ల నిరసన ర్యాలీ జరుగుతుందన్నారు. ఈ ర్యాలీలో రైతులు, రైతు కూలీలు, కౌలు రైతులు, పట్టణాలలోని అల్పాదాయ వర్గాలు విరివిగా పాల్గొని జయప్రదం చేయాలన్నారు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకటరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను భాగమైన స్వామినాథన్ సిఫార్సులకు చట్టబద్ధం చేయాలన్నారు. విద్యుత్ సవరణ బిల్లును వెంటనే వెనక్కి తీసుకోవాలన్నారు. మాండూస్ తుఫాన్ తో ప్రకాశం జిల్లాలో 11,000 ఎకరాలలో పొగాకు పంట దెబ్బతిందన్నారు. ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వంతోపాటు, పొగాకు బోర్డు గుర్తించిందన్నారు. బోర్డు వద్ద రైతులకు సంబంధించిన రూ.635 కోట్లు నగదు ఉందని, విపత్తు సమయంలో కేంద్రం వెంటనే స్పందించి బోర్డు ద్వారా పొగాకు రైతులకు పరిహారం అందించాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలోని వెలుగొండ ప్రాజెక్ట్ నిర్వాసితులకు రూ. 1200 కోట్లు వెంటనే మంజూరు చేసి సెప్టెంబర్ నాటికి వెలుగొండ ప్రాజెక్టు నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు షేక్ మాబు మాట్లాడుతూ చారిత్రాత్మక ఉద్యమాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తెలివిగా విరమింపచేశామని అనుకుంటుందని, రైతాంగ ఉద్యమం తాత్కాలిక విరమణ మాత్రమేనని తెలిపారు.

# ప్రజలకు మంచి చేసే లక్ష్యంతో కలిసి పనిచేయండి

**- ఎమ్మెల్యే నంబూరు**



అమరావతి:ప్రజలకు మంచి చేయాలన్న లక్ష్యంతో సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వాలంటీర్లు కలిసి పని చేయాలని పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సూచించారు. మండల కేంద్రమైన అమరావతి లోని శ్రీ రామకృష్ణ హిందూ హైస్కూల్ కళ్యాణ మండపంలో గృహసారథుల నియామకంపై నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా శంకర రావు మాట్లాడుతూ అన్ని వర్గాలకు ప్రభుత్వ పథకాలు అందజేయాలన్న లక్ష్యంతో

ముఖ్య మంత్రి వైఎస్ ఇప్పుడు మరో అడుగు ముందుకేసి సచివాలయ కన్వీనర్లు, గృహసారథులను నియమిస్తున్నారన్నారు. ఇప్ప టికే నియోజకవర్గంలో 72 సచివాలయాలకు కన్వీనర్ల నియామకం పూర్తైందన్నారు. అమ రావతి మండల పరిధిలోని మల్లాది గ్రామానికి చెందిన భవిరిశెట్టి హనుమంతరావును మండల సచివాలయాల కన్వీనర్ గా నియమించడం జరిగిందన్నారు.

# ఈసురోమంటున్న ఇళ్ల నిర్మాణం



గుంటూరు జిల్లాప్రతినిధి : జగనన్న కాలనీల్లో పక్కా గృహ నిర్మాణం మందకొడిగా సాగుతోంది. ఇప్పటి వరకు పలు కారణాలతో ఇళ్ల నిర్మాణం వేగం పుంజుకోలేదు. ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 69,912 ఇళ్లను తొలిదశలో మంజూరు చేయగా ఇప్పటి వరకు మ్యాపింగ్ చేసిన వాటిల్లో 63,361 ఇళ్లను చేపట్టారు. వీటిల్లో కేవలం 8,705 ఇళ్లు మాత్రమే పురోగతిలో ఉన్నాయి. వీటిని ఉగాది నాటికి పూర్తి చేయించాలని ప్రభుత్వం జిల్లా అధికారులకు సూచించింది. ఒక్కో ఇంటికి రూ.లక్షా 80 వేలు, మరో 35 వేలు స్వయం సహాయక సంఘాల ద్వారా రుణాలు ఇప్పించి మొత్తం రూ.2.15 లక్షలతో ఇళ్ల నిర్మాణం చేపట్టినా ఇప్పటి వరకు పూర్తయిన ఇళ్ల సంఖ్య చాలా తక్కువగా ఉంది. మొదటి, రెండు కేటగిరిల్లో లబ్ధిదారులే ఇళ్లు నిర్మించుకునేలా చేపట్టినవి 41 వేల వరకు ఉన్నాయి. ప్రభుత్వమే నిర్మించి ఇచ్చేలా మరో 22 వేలు ఇళ్లు ఉన్నాయి. గుంటూరు నగర వాసులకు దాదాపు 62 వేల మందికి ఇళ్ల పట్టాలు ఇవ్వగా 20 వేల ఇళ్లు తొలిదశలో నిర్మించాలని నిర్ణయించారు. పేరేచర్ల, ఏటుకూరు, లాం, కొర్నేపాడు, బుడంపాడు తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన జగనన్న కాలనీల్లో నిర్మాణాలు పూర్తిస్థాయిలో ప్రారంభం కాలేదు. కొర్నేపాడులో ఒక కాలనీలో ఇంత వరకు ఒక్క ఇల్లు కూడా చేపట్టలేదు. ఇక్కడ మౌలిక సదుపాయాలు లేవు. రెండో కాలనీలో వందల సంఖ్యలో చేపట్టారు.గుంటూరు నగర వాసులకు ఇళ్లు కేటాయించిన పేరేచర్ల జగనన్న కాలనీలో18 వేల ఇళ్లు మంజూరు చేయగా 10 వేల ఇళ్లు కాంట్రాక్టరు ద్వారానే నిర్మించాలని తలపెట్టారు. కానీ ఇంత వరకు పట్టుమని 10 ఇళ్లుకూడా పూర్తి చేసి గృహ ప్రవేశం చేయించలేకపోయారు. మెప్మా, డిఆర్‌డిఎ ద్వారా జిల్లా మొత్తం మీద 25 వేల మందికి రూ.35 చొప్పున రుణాలు ఇప్పించినట్టు అధికారులు చెబుతున్నారు. అయినా ఇళ్లు పూర్తి అయ్యే పరిస్థితి లేదు. ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.లక్షా 80 వేలు కేటాయించి ఇసుక ఉచితంగా, సిమెంటు, ఇనుము ఇతర మెటీరియల్ తక్కువ ధరకు సరఫరా చేస్తామని అధికారులు ప్రకటించారు. కానీ 48 నుంచి 72 అడుగుల విస్తీర్ణంలో నిర్మిస్తున్న పక్కా ఇళ్లకు కనీసం నాలుగు నుంచి ఐదు లక్షలు ఉంటేనే పూర్తవుతాయని లబ్ధిదారులు చెబుతున్నారు. కానీ ప్రభుత్వం ఇచ్చే సొమ్ముతో నిర్మాణం కష్టమని తెలిసినా అధికారులు లబ్ధిదారులపై వివిధ రూపాల్లో వత్తిడి తెస్తున్నారు.

# ఈ రోడ్లు వేసేదెన్నడో..!



వీరవాసరం:నిధులున్నా పనులు ప్రారంభించని స్థితిలో వీరవాసరం-పెనుమంట్ర ఆర్అండ్‌బి రహదారి అధ్వానంగా ఉంది. నాలుగేళ్లుగా ఈ మార్గంలో అనేక అవస్థలు పడి ప్రజలు రాకపోకలు సాగిస్తున్నా అధికారులు ఈ రహదారి నిర్మాణంపై దృష్టిసారించడం లేదనే విమర్శలున్నాయి. ఈ మార్గంలో వీరవాసరం రైల్వే గేటు నుండి సుమారు మూడు కిలోమీటర్ల వరకు పటిష్టపర్చడానికి న్యూ డెవలప్‌మెంట్ బ్యాంక్ (ఎన్‌డిబి) నుండి సుమారు ఐదున్నర కోట్ల నిధులు మంజూరయ్యాయి. పనులు చేపట్టడానికి కాంట్రాక్టు సైతం ఖరారైంది. ప్రస్తుతమున్న రోడ్డు వెడల్పు పనుల్లో భాగంగా సర్వే పూర్తి చేసి కొన్నిచోట్ల కల్వర్టుల నిర్మాణం కూడా పూర్తి చేశారు. అయితే రోడ్డు విస్తరణ పనులు మాత్రం ఇంకా మొదలు కాలేదు. రోడ్డు విస్తరణ, అభివృద్ధికి నిధులు మంజూరవ్వడంతో అధికారులు కనీసం గోతులు కూడా పూడ్చకుండా వదిలేశారు. అదే సమయంలో అభివృద్ధి పనులు చేపట్టకపోవడంతో

జనాలకు కష్టాలు తప్పడం లేదు. ఏళ్ల తరబడి ఈ రహదారి విస్తరణ పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అనే చందంగా ఉన్నా అటు ప్రజాప్రతినిధులు, ఇటు అధికారులు స్పందించకపోవడం గమనార్హం. విద్యుత్ సబ్ స్టేషన్ సమీపంలో రోడ్డు వర్షాకాలంలో పెద్దపెద్ద గోతులతో నిండి ఉంటుంది. ఈ గోతుల్లో పడి అనేక మంది గాయాల పాలైన పరిస్థితీ ఉంది. ఈ ప్రాంతంలో అడపాదడపా మరమ్మతులు చేస్తున్నా కొద్దిరోజులకే మళ్లీ యథాస్థితికి చేరడంతో ఇటుగా రాకపోకలు సాగించే వాహనదారులకు కష్టాలు మాత్రం తప్పడం లేదు.


# అమ్మకానికి 'వాషింగ్టన్ పోస్ట్'..!




న్యూయార్క్: అమెరికాలో ప్రధాన వార్తాపత్రిక అయిన వాషింగ్టన్ పోస్ట్ ను దాని యజమాని జెఫ్ బెజోస్ విక్రయించనున్నారంటూ అగ్రరాజ్యంలో జోరుగా ప్రచారం జరుగుతోంది. ఫుట్‌బాల్ క్రీడను అమితంగా ఇష్టపడే ఆయన ఓ జట్టును కొనుగోలు చేసే యోచనలో ఉన్నట్లు సమాచారం. అందుకోసమే ఆయన వాషింగ్టన్ పోస్ట్ ను విక్రయించాలనుకుంటున్నట్లు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ 'న్యూయార్క్ పోస్ట్' ఓ కథనాన్ని ప్రముఖంగా ప్రచురించింది. వాషింగ్టన్ పోస్ట్ అధికార ప్రతినిధులతో పాటు స్వయంగా జెఫ్ బెజోస్ సైతం ఈ వార్తల్ని ఖండించినట్లు 'సీఎన్ఎన్' తెలిపింది. వాషింగ్టన్ పోస్ట్‌ను విక్రయించే ఆలోచన లేదని బెజోస్ స్పష్టం చేసినట్లు వెల్లడించింది. న్యూయార్క్ పోస్ట్ ప్రచురించిన కథనంలో ఏమాత్రం వాస్తవం లేదని వారు పేర్కొన్నట్లు తెలిపింది. ఇదే విషయాన్ని ఇటీవల వాషింగ్టన్ పోస్ట్ సీనియర్ ఉద్యోగులతోనూ బెజోస్ స్పష్టం చేసినట్లు రాసుకొచ్చింది. అయితే, ఇటీవల ఆయన సీఎన్ఎన్‌కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో.. 'వాషింగ్టన్ కమాండర్స్' అనే ఫుట్‌బాల్ జట్టును కొనుగోలు చేసే ప్రయత్నాల్లో ఉన్నామని మాత్రం పరోక్షంగా సంకేతాలిచ్చారు. 'వాషింగ్టన్ కమాండర్స్' జట్టు యాజమాన్యంలో చాలా నిర్వహణ లోపాలు ఉన్నట్లు వాషింగ్టన్ పోస్ట్ గతంలో పలు కథనాలను ప్రచురించింది. స్వయంగా జట్టు యజమాని డ్యాన్ స్నైడర్‌పైనా అనేక ఆరోపణలు ఉన్నాయని తెలిపింది. ఇది జెఫ్ బెజోస్, స్నైడర్ మధ్య వ్యక్తిగత వివాదానికి దారితీసింది. వాషింగ్టన్ కమాండర్స్ జట్టును కొనాలనుకుంటున్న బెజోస్.. తమపై ఒత్తిడి పెంచి విక్రయించేలా చేసేందుకే ఇలా తప్పుడు కథనాలను ప్రచురిస్తున్నారని స్నైడర్ ఆరోపించారు. ప్రపంచ స్పోర్ట్స్ లీగ్‌లలో వాషింగ్టన్ కమాండర్స్‌ను అత్యంత ప్రజాదరణ ఉన్న ఫ్రాంఛైజీగా క్రీడావర్గాలు చెబుతుంటాయి. ఈ జట్టు 1983, 1988, 1992లో సూపర్ బౌల్స్‌ను సొంతం చేసుకుంది.

# పేజీకో కరెన్సీ నోటు.. పుస్తకంలో రూ.74లక్షలు


ముంబయి: ఎంత క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నా.. అక్రమ రవాణా కోసం స్మగ్లర్లు కొత్త దారులు వెతుకుతూ.. అధికారులకు చిక్కుతూనే ఉన్నారు. తాజాగా దేశానికి అక్రమంగా విదేశీ కరెన్సీ, బంగారం తీసుకొస్తున్న ఇద్దరు విదేశీయులను ముంబయి ఎయిర్‌పోర్టులో కస్టమ్స్ అధికారులు పట్టుకున్నారు. రెండు వేర్వేరు ఘటనల్లో వీరిని అరెస్టు చేశారు. జనవరి 22 అర్ధరాత్రి తర్వాత ముంబయి ఎయిర్‌పోర్టుకు చేరుకున్న ఓ విమానంలోని ప్రయాణికులను అధికారులు తనిఖీ చేశారు. ఆ సమయంలో ఓ విదేశీ ప్రయాణికుడు అనుమానాస్పదంగా కన్పించడం తో అతడి లగేజీని పరిశీలించారు. ఈ తనిఖీల్లో రెండు పుస్తకాల్లో దాచిన డాలర్ల కట్టలు బయటపడ్డాయి. అధికారుల కళ్లుగప్పేందుకు పుస్తకాల పేజీల మధ్య నోట్లను అతికించాడు. ఈ పుస్తకాల్లో మొత్తం 90వేల డాలర్ల (భారత కరెన్సీలో దాదాపు రూ.74లక్షలు)ను అధికారులు గుర్తించి స్వాధీనం చేసుకు న్నారు. ఆ డబ్బుకు సంబంధించి ప్రయాణికుడి వద్ద ఎలాంటి పత్రాలు లేకపో వడంతో అధికారులు అతడిని అదుపులోకి తీసుకున్నారు. ఇందుకు సంబంధించిన వీడియోను



అధికారులు బయటపెట్టగా.. ప్రస్తుతం ఇది సోషల్‌మీ డియాలో వైరల్‌గా మారింది. ఇదే ఎయిర్‌పోర్టులో మరో విదేశీ ప్రయాణికుడి నుంచి 2.5కేజీల బంగారాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. సదరు వ్యక్తి ఆ బంగారాన్ని పేస్ట్ రూపంలో దాచి తీసుకురాగా.. తనిఖీల్లో బయటపడింది. దీంతో అతడిని అరెస్టు చేశారు.

# నీటిపై తేలియాడే పోస్టాఫీసు గురించి ఎప్పుడైనా విన్నారా?

ప్రపంచంలో ఎన్నో వింతలు, విశేషాలు ఉంటాయి. వాటిని చూసినప్పుడు, వాటి గురించి విన్నప్పుడు ఆశ్చర్యపోతుంటాం. అలాంటి కోవకు చెందినదే ఈ తేలియాడే పోస్టాఫీసు ప్రపంచంలో ఒకే ఒక్కటి ఉంది. అది కూడా మన దేశంలోని శ్రీనగర్ లో ఉంది. నిత్యం పోస్ట్‌మ్యాన్ ఇక్కడ ఉత్తరాలు సేకరించి షిఖారాలపై తిరుగుతూ దాల్ సరస్సు లోనే నివాసం ఉంటున్న వారికి వాటిని అందజేస్తూ ఉంటాడు. ఆ పోస్టాఫీసు విశేషాలేంటో తెలుసుకుందామా..! ఈ పోస్టాఫీసు బ్రిటిష్ కాలంలోనే ప్రారంభమైంది. దీనికి దాదాపు 200 ఏళ్ల చరిత్ర ఉందని స్థానికులు చెబుతున్నారు. చివరి మహారాజు హరి సింగ్ పాలనలో కూడా ఇక్కడ నుంచి ఉత్తర ప్రత్యుత్తరాలు సాగాయి. 2011లో జమ్మూ కశ్మీర్ ముఖ్యమంత్రిగా పని చేసిన ఒమర్ అబ్దుల్లా ఈ తేలియాడే పోస్టాఫీసును మరిన్ని సౌకర్యాలతో పునః ప్రారంభించారు. ఈ పోస్టాఫీసు ప్రాంగణంలోనే అరుదైన స్టాంపుల మ్యూజియం ఏర్పాటు చేశారు. అందులో ఎన్నో రకాల తపాల బిళ్లలు ఉంటాయి. ఆ పక్కనే ఉన్న దుకాణంలో పోస్టుకార్డులు, స్టాంపులు, స్థానికంగా దొరికే వస్తువులు, గ్రీటింగ్ కార్డులు విక్రయిస్తారు. దీనికి సమీపంలోనే తేలియాడే మసీదు, మార్కెట్ కూడా ఉన్నాయి. కశ్మీర్‌లోని శ్రీనగర్‌లో.. చుట్టూ సహజత్వం ఉట్టిపడే కొండల మధ్య ఉండే దాల్ సరస్సు అందాల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సింది ఏముంటుంది. ఆ సరస్సులోనే ఈ తేలియాడే పోస్టాఫీసును ఏర్పాటు చేశారు. దీని నిర్మాణ శైలి చాలా వైవిధ్యంగా ఉంటుంది. తొలిసారి చూసిన వారు దీనిని పోస్టాఫీసు అని గుర్తుపట్టడం కష్టం. ఎందుకంటే అక్కడ ఎన్నో షికారాలు(పడవలు) తిరుగుతూ ఉంటాయి. ఈ పోస్టాఫీసు కూడా ఇంచుమించు వాటిలాగే ఉంటుంది. కాబట్టి పర్యాటకులు ఎవరైనా సరే దీనిని ప్రత్యేకంగా చూసి గుర్తు పట్టాల్సి ఉంటుంది. అక్కడ షికారాలు నడిపే వాళ్లు కూడా దీని విశేషాల గురించి కొత్తవారికి చెబుతుంటారు.




భారతీయ పోస్టాఫీసుల ఎదుట ఉండే లోగోలానే 'ఫ్లోటింగ్ పోస్టాఫీస్– దాల్ లేక్' అనే అక్షరాలు దానిపై రాసి ఉంటాయి. స్థానికులు ఈ పోస్టాఫీసు సేవల ను నిత్యం వినియోగించుకుంటూ ఉంటారు. ప్రస్తుతం ఉన్న సమాచార యుగంలో ఈ పోస్టాఫీసు గురించి తెలుసుకున్న యాత్రికులు తప్పకుండా దీనిని సందర్శిస్తూ ఉంటారు. తమకు ఇష్టమైన వారికి ప్రేమతో ఓ లేఖ పంపి ఇక్కడి ప్రత్యేకతను తెలియజేస్తుంటారు. ఈ పోస్టాఫీసులో 'దాల్ లేక్' ప్రత్యేకతను చాటుతూ ముద్రితమైన స్టాంపులు(%ఝఎజాం%) కూడా లభిస్తాయి. ఇంటర్నెట్ సదుపాయం కూడా ఉంటుంది. మొబైళ్లలో సిగ్నల్ సరిగా రాని సందర్భంలో పలువురు ఇక్కడకు వచ్చి ఆ సేవలను వినియోగిస్తుంటారు. అంతే కాదండోయ్.. అంతర్జాతీయ ఫోన్ కాల్స్ చేసుకునే సదుపాయం ఇక్కడి మరో ప్రత్యేకత. ఈ సారి ఎప్పుడైనా మీరు శ్రీనగర్‌ను సందర్శిస్తే.. ఇన్ని ప్రత్యేకతలున్న ఈ పోస్టాఫీసు నుంచి మీకు ప్రియమైన వారికి ఓ లేఖ పంపించడానికి ప్రయత్నించండి. ఆ అనుభూతిని జ్ఞాపకంగా మలుచుకోండి.

## అధికారులు పట్టించుకోరు..

# అక్రమార్కులకు పట్టింపులేదు!

కొల్లాపూర్:సాగునీటి కాలువలకు చెందిన రాళ్లు, మట్టి తరలింపు ఆగడం లేదు. కొందరు అనుమతులు లేకుండా రాజకీయ అండతో అక్రమంగా తరలించి, సొమ్ము చేసుకుంటున్నారు. సంబంధిత నీటిపా రుదల, మైనింగ్‌శాఖల అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపణలు వస్తున్నాయి. నాగర్‌కర్నూల్ జిల్లాలో కల్వకుర్తి నుంచి కొల్లాపూర్, సోమశిల వరకు జాతీయ రహదారి నిర్మాణ పనుల నేపథ్యంలో జిల్లాలో క్రషర్ మిషన్ల ఏర్పాటు పెరిగింది. నాగర్‌కర్నూల్ నుంచి కొల్లాపూర్ వరకు రహదారుల పక్కన వెలసిన వెంచర్లలో భూమి చదును కోసం మట్టి డిమాండు ఏర్పడింది. నిబంధనల మేరకు మట్టి, రాళ్లను తరలించాలి. వీటిని విస్మరించి కొందరు టిప్పర్లతో ఎంజీకేఎల్ఐ, పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి చెందిన కాలువలకు చెందిన మట్టి, రాళ్లను తరలిస్తున్నారు. ఎల్లూరు నుంచి అంకిరావుపల్లి, కుడికిల్ల, సింగోటం, సాతాపూర్ నుంచి కోడేరు, పెద్దకొత్తపల్లి నుంచి నాగర్‌కర్నూల్ వైపు తవ్విన కాలువల నుంచి తరలింపు ఎక్కువగా జరుగుతోంది. దీంతో వాటి పక్కన రహదారులు కబ్జాకు గురవుతున్నాయి. కొన్ని చోట్ల మట్టి, రాళ్ల తీసుకెళ్లడంతో సమీప పొలాల వారు ఆక్రమించుకుని తమ భూముల్లో కలిపేసుకుంటున్నారు. ప్రధాన కాల్వల పక్కన రహదారుల నిర్మాణ పనులు అసంపూర్తిగా వదిలేయడంతో అక్కడ నిల్వ చేసిన మట్టి, రాళ్లను ఎత్తుకెళ్తున్నారు. కాలువలకు చెందిన రాళ్లు, మట్టి తరలించొద్దు. ఫిర్యాదులు వస్తే శాఖాపరంగా చర్యలు తీసుకుంటాం. మా సిబ్బందిచే కాలువల పక్కన నిఘా పెడతాం. టిప్పర్ వాహనాలతో తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం.



# ఆయుష్మాన్ భారత్ నమోదు అంతంతే!


కరీంనగర్ : పేద, మధ్య తరగతి ప్రజలకు రూ.5 లక్షల వరకు ఉచిత వైద్య సేవలను కార్పొరేట్ స్థాయిలో అందించడానికి రూపొందించిన ఆయుష్మాన్ భారత్‌పై అవగాహన లేక జనం నమోదుపై దృష్టి పెట్టడం లేదు.. గతంలో ఆరోగ్యశ్రీ కార్డులు ఇచ్చినట్లుగానే ఆయుష్మాన్ భారత్‌ను ఆరోగ్యశ్రీకి అనుసం ధానించి కార్డులు కూడా ఇస్తున్నారు. దీనిపై ఉమ్మడి జిల్లాలో విస్తృత ప్రచారం లేక చాలమంది కార్డులు తీసుకోవడం లేదు. కాగా ఈ కార్యక్రమ గడువు మార్చి 31వ తేదీతో ముగియనుండటంతో ఇప్పటికైనా నమోదు చేసుకుని కార్డులు పొందాల్సిన అవసరం ఉంది. రాష్ట్రంలోని మూడు జిల్లాల్లో పైలెట్ ప్రాజెక్టు కింద కార్డులిచ్చే కార్యక్రమం ప్రారంభమైంది. కరీంనగర్ జిల్లా రామడుగు మండలం షానగర్‌లో ఆయుష్మాన్ భారత్‌ను ఆరోగ్యశ్రీకి అనుసంధానం చేసి కొత్త కార్డులు ఇచ్చే ప్రక్రియ గత సంవత్సరం నవంబరు నెలలో ప్రారంభించారు. ఆ గ్రామంతోపాటు మండలంలో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి 90 శాతం పూర్తి చేశారు. ఆ తర్వాత ఉమ్మడి జిల్లా అంతా విస్తరించారు. రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమం కొనసాగుతోంది. రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ కింద 940 రకాల వ్యాధులకు రూ.2 లక్షల వరకు ఉచిత వైద్యం పొందే అవకాశం ఉండేది. ఆయుష్మాన్ భారత్ ఆరోగ్యశ్రీ అనుసంధానం ద్వారా రూ.5 లక్షల వరకు 1886 రకాల వ్యాధులకు సంబంధించి కార్పొరేట్ స్థాయిలో వైద్యం పొందవచ్చు. ఆహారభద్రత కార్డు ద్వారా ఆయుష్మాన్ భారత్–



ఆరోగ్యశ్రీ కార్డులను కుటుంబ సభ్యులందరు పొందితే దేశంలో ఎక్కడైనా ఈ వైద్యం పొందొచ్చు. ఉమ్మడి జిల్లాలో ఇతర రాష్ట్రాల నుంచి వలస వచ్చిన అనేక కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. అలాంటి వారందరూ వారి రాష్ట్రాల్లోని ఆహారభద్రత కార్డు ద్వారా ఆయుష్మాన్ భారత్‌కు అనుసంధానం చేసుకొని కార్డు పొందితే స్థానికంగానూ ఉచిత వైద్యం పొందే వీలుంది. ప్రధానంగా మోకాలి చిప్ప మార్పిడి, కిడ్నీ, గుండెమార్పిడి, కాలేయ వ్యాధులకూ ఈ కార్డు ద్వారా చికిత్స చేయించుకోవచ్చు. ఉమ్మడి జిల్లాలో రెండు పోస్టులకు ఇన్‌ఛార్జులు : ఆయుష్మాన్ భారత్– ఆరోగ్యశ్రీ విభాగానికి ఉమ్మడి జిల్లా సమన్వయకర్తగా ఖమ్మం జిల్లాలో పని చేసే డాక్టర్ గోపికి అదనపు బాధ్యతలు ఇచ్చారు.


## కాల్పుల మోతతో దద్దరిల్లిన అమెరికా..

# 3 రోజుల్లో 20 మందికి పైగా మృతి



వాషింగ్టన్: అగ్రరాజ్యం అమెరికా లో తుపాకీ సంస్కృతి పేట్రేగిపోతోం ది. కాల్పుల గర్జనకు అనేక మంది అమాయకులు ప్రాణాలు కోల్పోతున్నారు. విచ్చలవిడిగా పెరిగిన తుపాకుల వినియోగంతో కాలు బయటపెట్టాలంటేనే భయపడే పరిస్థితి నానాటికీ పెరుగుతోంది. తాజాగా గంటల వ్యవధిలో నాలుగు వేర్వేరు ప్రాంతాల్లో దుండగులు జరిపిన కాల్పుల్లో 20 మందికి పైగా బలయ్యారు. కాలిఫోర్నియాలోని లాస్ ఏంజెలెస్ కౌంటీ ప్రాంతంలో గల మాంటెరీ పార్క్‌లో గత శనివారం రాత్రి చైనీయులు లూనార్ నూతన సంవత్సర వేడుకలు చేసుకుంటుండగా ఓ వ్యక్తి విచక్షణారహితంగా కాల్పులు జరిపిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో మృతుల సంఖ్య 11కు చేరగా.. దుండగుడు కూడా ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన జరిగిన 48 గంటల్లోనే ఉత్తర కాలిఫోర్నియాలోని హాఫ్‌మూన్ బే ప్రాంతంలో మరో కాల్పుల ఘటన చోటుచేసుకుంది. హాఫ్‌మూన్ బేలోని వ్యవసాయ క్షేత్రాల్లో రెండు చోట్ల దుండగులు కాల్పులు జరిపారు. ఈ ఘటనల్లో మొత్తం ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. కాల్పులకు పాల్పడిన నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఘటనకు గల కార ణాలు ఇంకా తెలియరాలేదు. కాల్పులపై కాలిఫోర్నియా గవర్నర్ గెలివన్ న్యూసమ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. "విషాదం వెనుక విషాదం" అంటూ ఆయన ట్వీట్ చేశారు. ఇదే సమయంలో ఐయోవా నగరంలో మరో కాల్పుల ఘటన చోటుచేసుకుంది. డెస్ మొయినెస్ ప్రాంతంలో ఓ ఎడ్యుకేషనల్ మెంటార్‌షిప్ ప్రోగ్రామ్ జరుగుతుండగా దుండగుడు కాల్పులకు తెగబడ్డాడు. ఈ ఘటనలో ఇద్దరు విద్యార్థులు అక్కడికక్కడే మరణించగా.. మరో ముగ్గురు గాయపడ్డారు. మృతులిద్దరూ 18, 16 ఏళ్ల వయసువారే. క్షతగాత్రుల్లో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఇక షికాగోలో తెలుగు విద్యార్థులపై నల్లజాతీయులు జరిపిన కాల్పుల్లో ఓ హైదరాబాదీ యువకుడు ప్రాణాలు కోల్పోయాడు. తెలుగు రాష్ట్రాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు స్థానికంగా ఉన్న షాపింగ్‌మాల్‌కు వెళ్తుండగా.. కొందరు వారిని వెంబడించి దోపిడీకి పాల్పడ్డారు. వెళ్తూవెళ్తూ వారిపై కాల్పులు జరిపారు. ఈ ఘటనలోహైదరాబాద్‌కు చెందిన నందపు దేవ్‌శిష్ అనే విద్యార్థి మృతిచెందగా.. కొప్పాల సాయి చరణ్ అనే యువకుడు గాయాలపాలయ్యారు. అమెరికా లో తుపాకీ వినియోగం పెచ్చుమీరుతుందని చెప్పేందుకు ఈ ఘటనలే నిదర్శనం. ఓవైపు తుపాకీ నియంత్రణకు అక్కడి ప్రభుత్వం చట్టాలు తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తుండగా.. కాల్పుల ఘటనలు మరింత పెరుగుతున్నాయి. ఈ ఏడాది తొలి 23 రోజుల్లో 36 ఘటనలు జరిగాయంటే తుపాకీ వినియోగం ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. అంటే.. సగటున రోజుకు ఒకటి కంటే ఎక్కువ ఘటనలు చోటుచేసుకున్నాయి.

# దగ్గు సిరప్‌లకు వ్యతిరేకంగా చర్యలు తీసుకోవాలి : డబ్ల్యుహెచ్ఓ



ఐరాస : చిన్నారుల మృతికి కారణమైన దగ్గు సిరప్‌ల తయారీ సంస్థల మధ్య ఏదైనా సంబంధం ఉందా అని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్ఓ) దర్యాప్తు చేపడుతోంది. ఈమేరకు చర్యలు చేపట్టాల్సిందిగా ఆయా దేశాలను ఆదేశించినట్లు మంగళవారం సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. చిన్నారుల మరణాలు జరగకుండా నిరోధించాల్సిన బాధ్యత ఉందని డబ్ల్యుహెచ్ఓ పేర్కొన్నట్లు ఆ వర్గాలు తెలిపాయి. భారత్, ఇండోనేషియాల్లో తయారైన దగ్గు సిరప్‌ల కారణంగా మూడు దేశాల్లో 300 మందికి పైగా చిన్నారులు మరణించిన సంగతి తెలిసిందే. గాంబియా, ఉజ్బెకిస్థాన్, ఇండోనేషియా దేశాల్లో ఈ మరణాలు నమోదయ్యాయి. భారత్, ఇండోనేషియాలో తయారైన ఆరు ఔషధ కంపెనీలతో ఈ మరణాలు ముడిపడి ఉన్నాయని, దీంతో ఈ కంపెనీల మధ్య ఏదైనా సంబంధం ఉందా అని దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపింది. జులై 2022లో గాంబియాలో మొదటగా మరణాలు నమోదయ్యాయి. అయితే చిన్నారులు సాధారణ దగ్గు కోసం తీసుకునే సిరప్‌లతో మరణాలు ముడిపడి ఉన్నాయని డబ్ల్యుహెచ్ఓ తెలిపింది. ఈ మందుల్లో డైథిలిన్ గ్లైకాల్/ ఇథిలీన్ గ్లైకాల్ అనే విషపదార్థం మోతాదుకు మించి ఉందని పరీక్షల్లో తేలింది. కంబోడియా, ఫిలిప్పీన్స్, తూర్పు తైమూర్, సెనెగల్ నాలుగు దేశాలకు ఈ విచారణను విస్తరించినట్లు ఆరోగ్య సంస్థ తెలిపింది. నాసిరకం మందులు నిర్మూలించేందుకు, నియంత్రించేందుకు తనిఖీలు ప్రారంభించాలని ఆయా దేశాల ప్రభుత్వాలకు ప్రపంచ ఔషధ పరిశ్రమ పిలుపునిచ్చింది. భారతదేశానికి చెందిన మైడెన్ ఫార్మాస్యూటికల్స్, మారియన్ బయోటెక్ కంపెనీలు మరణాలనతో ముడిపడి ఉన్నాయి. ఇప్పటికే ఈ రెండు కంపెనీలను మూతపడ్డాయి. అయితే మైడెన్ ఉత్పత్తుల్లో ఎలాంటి సమస్యలు లేవని డిసెంబర్‌లో భారత్ ప్రకటించింది.

## దారుణం : ఉద్యోగం పోతుందని

# కన్నబిడ్డను చంపిన కసాయి తండ్రి

బికనీర్ :ఉద్యోగం పోతుందని కన్న బిడ్డనే బలిగొన్నాడు ఓ కసాయి తండ్రి. ఈ ఘటన రాజస్థాన్ లోని బికనీర్ లో చోటుచేసుకుంది. ఉద్యోగం పోతుందనే భయంతో ఓ కాంట్రాక్ట్ ఉద్యోగి తన మూడో బిడ్డ, నెలల పసికందును కాలువలో విసిరేశాడు. భార్యతో కలిసి ఈ ఘోరానికి తెగబడ్డాడు. విషయం తెలియడంతో పోలీసులు ఆ భార్యాభర్తలు ఇద్దరినీ అదుపులోకి తీసుకున్నారు. బికనీర్‌కు చెందిన జవార్ లాల్ మేఘ్వాల్ ఓ కాంట్రాక్టు ఉద్యోగి. రేపో మాపో తనలాంటి ఉద్యోగులను ప్రభుత్వం రెగ్యులర్ చేస్తుందని ఎదురుచూస్తున్నాడు. మేఘ్వాల్ కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఇటీవలే మేఘ్వాల్ భార్య మూడో బిడ్డ (ఆడపిల్ల) కు జన్మనిచ్చింది. ఇప్పుడు ఆ పాప వయసు ఐదు నెలలు. అయితే, ముగ్గురు పిల్లలు ఉంటే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగానికి అర్హత కోల్పోతారని మేఘ్వాల్ కు ఇటీవలే తెలిసింది. అంతేకాదు, ఇప్పటికే ప్రభుత్వ ఉద్యో గంలో ఉన్న వారు మూడో సంతానానికి జన్మనిస్తే.. ఉద్యోగాన్ని కోల్పోవాల్సి



వస్తుంది. ప్రభుత్వం ఈ రూల్ ను కఠినంగా అమలు చేస్తోం ది. ఈ విషయం తెలిసిన తర్వాత మేఘ్వాల్ ఆందోళనకు లోనయ్యాడు. ప్రస్తుతం చేస్తున్న ఉద్యోగం ఎప్పుడు పర్మనెంట్ అవుతుందా అని ఎదురుచూస్తుంటే.. ఉన్న ఉద్యోగమే ఊడేలా ఉందని భయపడ్డాడు

# రసాభాసగా మారిన ఢిల్లీ మునిసిపల్ హౌస్ సమావేశం

న్యూఢిల్లీ : ఢిల్లీ మునిసిపల్ హౌస్‌లో సమావేశం రసాభాసాగా మారింది. బిజెపి తీరును వ్యతిరేకిస్తూ ఆప్ సభ్యులు ఆందోళనకు దిగడంతో మొదటిసమావేశం వాయిదా పడిన సంగతి తెలిసిందే. దీంతో సమావేశానికి భారీ భద్రతాదళాలు, మార్షల్స్‌ను మోహరించారు. లెఫ్టినెంట్ గవర్నర్ నామినేట్ చేసిన సభ్యులు మొదట ప్రమాణస్వీకారం చేయడాన్ని ఆప్ సభ్యులు తీవ్రంగా వ్యతిరేకించారు. ప్రిసైడింగ్ అధికారి సత్యశర్మ నామినేట్ సభ్యులతో ప్రమాణం చేయించారు. ఎన్నికైన ఆప్ సభ్యులు కాకుండా ఎల్‌జి నామినేట్ చేసిన సభ్యులు ముందుగా ప్రమాణ స్వీకారం చేయడం సిగ్గు చేటు అంటూ ఆప్ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సిగ్గు, సిగ్గు అంటూ నినాదాలు చేశారు. ఈ చర్యపై ఆప్ కౌన్సిలర్ ముఖేష్ గోయల్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. తర్వాత ఆప్ సభ్యులను



ప్రమాణం చేయాలంటూ సత్యశర్మ ఆహ్వానించారు. ఆప్ సభ్యులు జైశ్రీరామ్, భారత్ మాతాకీ జై, అంటూ నినాదాలతో సభను హోరెత్తించారు. దీంతో మేయర్, డిప్యూటీ మేయర్‌లను ఎన్నుకోకుండానే సమావేశం వాయిదా పడింది.